# సూర్య

www.suryaa.com

17 వ వసంతంలోకి

## నల్గొండ-యాదాద్రి-సూర్యాపేట

ఆదివారం 02, జూన్ 2024 పేజీలు - 8


# ఆంజనేయ స్వామి దేవాలయంలో గుప్త నిధుల కోసం తవ్వకాలు





పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగిన సంఘటన మండల పరిధిలోని ధర్మాపురం గ్రామంలోని ఆంజనేయ స్వామి దేవాలయంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం శనివారం ఆంజనేయ జయంతి సందర్భంగా గ్రామంలోని ఆంజనేయ దేవాలయాన్ని శుభ్రం చేసేందుకు శనివారం ఉదయం గ్రామపంచాయతీ సిబ్బంది వెళ్లగా దేవాలయంలోని స్వామి విగ్రహం వెనుక గుర్తు తెలియని వ్యక్తులు రెండు ఫీట్ల లోతు తవ్వకాలు జరిపారని, గుప్త నిధుల కోసం తవ్వకాలు జరిగాయా లేక దేనికి తవ్వకాలు జరిపారు అనేది తెలియడం లేదని గ్రామస్థులు తెలిపారు. పూర్తి వివరాలు తెలియవలసి ఉంది.

# పశువుల దొంగతనానికి పాల్పడుతున్న నిందితులను అరెస్ట్

*నల్గొండ జిల్లా బ్యూరో*




ఇటీవల కాలంలో తిరుమలగిరి సాగర్ మండలంలో తరుచుగా పశువుల దొంగతనాలు జరుగుతున్నాయని కొన్ని గ్రామాల రైతుల నుంచి అందిన ఫిర్యాదు మేరకు జిల్లా యస్పీ ఆదేశాల మేరకు నాగార్జునసాగర్ పోలీసులు ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి దొంగతనాలకి పాల్పడుతున్న మూఠాను పట్టుకునుటలో బాగంగా తేదీ 01-06-2024 నాడు ఉదయం 10 గంటలకి తిరుమలగిరి సాగర్ యస్.ఐ నారాయణ రెడ్డి,మరియు సిబ్బంది శ్రీ రాంపల్లి మెయిన్ రోడ్ పై వాహన తనికిలు నిర్వహిస్తుండగా టిఎస్ 29 టిబి 3427 గల వాహనం హాలియా నుండి సాగర్ వెళ్ళే వాహనాన్ని ఆపగా అందులో వ్యక్తులు పోలీసులని చూసి వారి వాహనమును వెనకకు తిప్పుకొని పారిపోతుండగా పోలీసు వారు పట్టుబడి చేసి విచారించగా.. వీరు చెప్పిన వివరాల ప్రకారం ఎండాకాలంలో రైతులు మేత గురించి వదిలిన పశువులను, కాపలా లేని పశువుల కొట్టాలని మరియు ఊరిలో ఎవరు పట్టించుకొని పశువులను వీరు పథకం ప్రకారం సమాచారం సేకరించి రాత్రి సమయంలో టాటా ఏసీ వాహనం లో వచ్చి పశువులని బలవంతంగా అందులో తీసుకెళ్లి కోదాడ, హైదరబాద్ సంతలకు వాటిని తరలించి అమ్ముతారు. వచ్చిన డబ్బును వాటాలు వేసుకొని పంచుకుంటారు. తిరుమలగి సాగర్ ప్రాంతానికి చెందిన సీత రామయ్య మరియు బాలయ్య లకు చిలుకూరు మండలంకి చెందిన బానోతు మధు, గుగులోతు కృష్ణ ప్రసాద్, బానోతు దేవేందర్‌లకి పశువుల వ్యాపారంలో పరిచయం ఏర్పడి వ్యసనలకు అలవాటు పడి సులువుగా డబ్బు సంపాదించాలని తిరుమలగి సాగర్ ప్రాంతానికి నాగార్జున పేటతండా, చింతలపాలెం, తెట్టకుంటా, కొంపల్లి మరియు సాపవత్ తండా గ్రామాలలో పలు దొంగతనాలకి పాల్పడినారు. ఈ కేసును మిర్యాలగూడ డియస్పి రాజశేఖర్ రాజు, పర్యవేక్షణలో నాగార్జునసాగర్ సి.ఐ బీసాన్న, యస్.ఐ నారాయణ రెడ్డి, హెడ్ కానిస్టేబుల్ గురునాధం, కానిస్టేబుల్‌లు నాగేశ్, నాగరాజు, హేమంత్,ప్రశాంత్, హెం గార్డ్ అంజీ,శ్రీను, నర్సిరెడ్డి,శ్రీకాంత్‌లను జిల్లా యస్పీ అభినందిచినారు.

# ఓట్ల లెక్కింపు ప్రక్రియ జగ్రత్తగా నిర్వహించాలి

## కలెక్టర్, ఎన్నికల అధికారి దాసరి హరిచందన

*నల్గొండ జిల్లా బ్యూరో*



వరంగల్- ఖమ్మం- నల్గొండ శాసనమండలి పట్టభద్రుల ఉప ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ జాగ్రత్తగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి, వరంగల్ -ఖమ్మం-నల్గొండ శాసన మండలి పట్టభద్రుల ఉప ఎన్నికల రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందన అన్నారు. శనివారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ఉదయాదిత్య భవన్లో ఎమ్మెల్సీ ఎన్నికలు జరిగిన 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, ఏఆర్ఓలకు ఓట్ల లెక్కింపు పై ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపు మొదటి రౌండు చాలా ముఖ్యమని, ఎన్నికలలో పోటీ చేసిన అభ్యర్థులు, ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ల సీల్ తీయడం, అలాగే అవసరమైన మెటీరియల్ అన్నిటిని ఎన్నికల నిబంధనల ప్రకారం నిర్వహించాలని, ప్రక్రియను ఏజెంట్లకు, అభ్యర్థులకు చూపించి వారి ఎదురుగానే నిర్వహించాలని తెలిపారు. కౌంటింగ్ కేంద్రంలోకి అభ్యర్థులు, ఏజెంట్లు ఎలాంటి ఇంకు పెన్నులు, వాటర్ బాటిళ్లు, సెల్ ఫోన్ వంటివి తీసుకురావడానికి వీలులేదని అన్నారు. డేటా ఎంట్రీ పై సైతం అధికారులు దృష్టి సారించాలని, ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపులో భాగంగా దుప్పలపల్లి గోదాంలో 4 హాళ్లలో ఓట్ల లెక్కింపును చేపట్టడం జరుగుతున్నదని, ఇందుకుగాను 96 టేబుల్ లు ఏర్పాటు చేయడం జరిగిందని, ఒక్కోహాల్లో 24 టేబుల్ లు ఉంటాయని తెలిపారు .ఉదయం 6 గంటలకు ఓట్ల లెక్కింపు సిబ్బంది అందరూ లెక్కింపు కేంద్రం వద్ద హాజరు కావాలని ,ఉదయం 8 గంటలకు కచ్చితంగా ఓట్ల లెక్కింపు ప్రారంభమవుతుందని తెలిపారు. ప్రతి హాల్ కు అదనపు కలెక్టర్ ,ఒక ఏఆర్ఓ ఇన్చార్జిగా ఉంటారని ,అంతేకాక ఆర్టీవో స్థాయి అధికారులు ఇద్దరు ఉంటారని ,,12 టేబుల్ లకు ఒక ఆర్డిఓ చొప్పున ఇన్చార్జిగా వ్యవహరిస్తారని తెలిపారు. కౌంటింగ్ సూపర్వైజర్లకు ఇదివరకే శిక్షణ ఇవ్వడం జరిగిందని, మరోసారి 3 వ తేదీ శిక్షణ ఇవ్వనున్నట్లు వెల్లడించారు. మొదటి రౌండు షిఫ్ట్ డ్యూటీలో ఉన్నవారు రెండవ స్విఫ్ట్ ఉద్యోగులు వచ్చిన తర్వాతే బయటకు వెళ్ళవలసి ఉంటుందని తెలిపారు .ఈ సందర్భంగా టాబులేషన్,ఓట్ల లెక్కింపు ,రిపోర్టులు,మొదటి రౌండు కౌంటింగ్ అంశాలపై మాట్లాడారు. ఓట్ల లెక్కింపులో ఎలాంటి తేడా రాకుండా చూసుకోవాలని అన్నారు. మూడు రౌండ్ల వరకు పూర్తిస్థాయిలో బండిల్స్ లెక్కించడం జరుగుతుందని, నాలుగవ రౌండ్ సైతం ఉంటుందని అంచనా వేస్తున్నామని, పోస్టల్ బ్యాలెట్ అన్నింటిని కలుపుకొని బ్యాలెట్ పేపర్ లెక్కించవలసి ఉంటుందని, చెల్లుబాటు ఓట్లు, చెల్లుబాటు కానీ ఓట్లను జాగ్రత్తగా పరిశీలించి లెక్కించాలని తెలిపారు. ఎమ్మెల్సీ ఎన్నికల ఓట్ల లెక్కింపును సులభంగా తీసుకోవద్దని, ఉద్యోగులకు వారికి కేటాయించిన విధులను నూటికి నూరు శాతం ఎలాంటి పొరపాట్లు జరగకుండా చేయాలని కోరారు. రెవెన్యూ అదనపు కలెక్టర్ కలెక్టర్ జె.శ్రీనివాస్‌తో పాటు, అన్ని 12 జిల్లాల అదనపు కలెక్టర్లు, ఆర్డీవోలు, జిల్లా అధికారులు, ఏఆర్వోలు ఈ శిక్షణ కార్యక్రమానికి హాజరయ్యారు.

# ప్రమాదకరంగా ఉన్న గుంతను పూడ్చండి

## ప్రజల ఇబ్బందులను పట్టించుకోని అధికారులు

## సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండలకేంద్రంలోని బ్రాహ్మణపల్లి చౌరస్తా మూలమలుపులో నాగిరెడ్డిపల్లికి పోయే రోడ్డు ప్రమాదకరంగా మారిందని దానిని వెంటనే పూడ్చి ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా కాపాడాలని సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.శనివారం సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రమాదకరంగా ఉన్న గుంతను పరిశీలించారు.ఈ సందర్భంగా గాడి శ్రీనివాస్ మాట్లాడుతూ బీబీనగర్ నుండి నాగిరెడ్డిపల్లి పోయే బ్రాహ్మణపల్లి రోడ్డు చౌరస్తా మూలమలుపు రోడ్డు గుంతలు పడి కంకర తేలి నెలలు గడుస్తున్న అధికారులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు.మూలమలుపు మరింత ఇరుకుగా ఉండటంతో వర్షాలకు నీరు నిలిచి గుంతల మయంగా రోడ్డు మారిందని అన్నారు.కంకర తేలిన రోడ్డుపై అనేక ప్రమాదాలు జరిగాయని ఇప్పటికైన అధికారులు స్పందించి రోడ్డు మరమ్మతులు చేపట్టాలని గాడి శ్రీనివాస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మాజీ మండల కార్యదర్శి బండారు శ్రీరాములు,నాయకులు నోముల ఎల్లారెడ్డి,నోముల బస్వారెడ్డి,చిలకయ్య రాజిరెడ్డి,వల్లపు వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్‌ను తొలగించాలని

## రేషన్ షాప్‌కు తాళం వేసిన గ్రామస్తులు

వివరాలు 8లో


సూర్య విలేకరులు కావలెను

నల్లగొండ జిల్లాలోని దేవరకొండ డివిజన్, గుడిపల్లి, నకిరేకల్, తిప్పర్తి, నార్కట్‌పల్లి, చిట్యాల, గుర్రంపోడు, మాడ్గులపల్లి, వేములపల్లి, త్రిపురారం, మిర్యాలగూడ టౌన్.

సూర్యాపేట జిల్లాలోని సూర్యాపేట స్టాఫర్, సూర్యాపేట టౌన్, మఠంపల్లి, హుజూర్‌నగర్ రూరల్, నేరేడుచర్ల రూరల్, ఆత్మకూరు (ఎస్).

యాదాద్రిభువనగిరి జిల్లాలోని ఆలేరు, రాజాపేట, మోటకొండూరు, ఆత్మకూరు (ఎం), భువనగిరి టౌన్, భువనగిరి రూరల్, చౌటుప్పల్ టౌన్ విలేకరులుగా పని చేయడానికి ఆసక్తి ఉన్న వారు ఈ దిగువన ఉన్న ఫోన్ నెంబర్‌కు సంప్రదించగలరు.

సంప్రదించవలసిన నెంబరు

దోసపాటి సత్యనారాయణ

ఉమ్మడి నల్లగొండ జిల్లా బ్యూరో - 9440137060

సూర్య



# పురుగుల మందు తాగి చికిత్స పొందుతూ వివాహిత మృతి



కనగల్,మేజర్న్యూస్ఃమండలంలోని ధర్వేశిపురం గ్రామానికి చెందిన వివాహిత మహిళ పురుగుల మందు తాగి మృతి చెందింది. ఇందుకు సంబందించి ఎస్ఐ రామకృష్ణ తెలిపిన వివరాలీలా ఉన్నాయి. భువనగిరి జిల్లా సంస్థానారయణపురం మండలం సర్వేర్ గ్రామానికి చెందిన ఉడుగు రాములమ్మ జంగయ్య చిన్న కూతురు నాగమణి(35)గత ఎడు సంవత్సరాల క్రితం కనగల్ మండలం ధర్వేశిపురం గ్రామానికి చెందిన పాలకూరి మారయ్య చిన్న కొడుకు వెంకటేశంకు ఇచ్చి వివాహం చేసారు.కొద్ది కాలం వీరి కాపురం సజావుగా కొనసాగింది. వీరికి ఇద్దరు కుమారులు సంతానం అయ్యారు.కాగా ఇటీవల కొంత కాలం నుంచి భర్త వెంకటేశం, ఇతని తండ్రి మారయ్య ఇరువురితో అక్రమ సంబంధం అంటగట్టి మానసికంగా ,శారీరకంగా హింసకు గురి చేస్తున్నారు.ఈ క్రమంలో మే 29న ఉదయం ఇంట్లో ఉన్న గడ్డి మందు(పురుగులమందు) తాగి ఆత్మహత్యకు పాల్పడింది.అనంతరం చికిత్స నిమిత్తం నల్లగొండకు అటు నుంచి హైదారబాదుకు తరలించగా చికిత్స పొందుతూ మే31శుక్రవారం మృతి చెందింది. వివాహిత తల్లి రాములమ్మ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ధర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ వివరించారు.

# విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : విద్యుత్ షాక్‌తో వ్యక్తి మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని దుపహాడ్ గ్రామంలో శుక్రవారం రాత్రి చోటు చేసుకుంది. ఏఎస్ఐ వెంకటరత్నం తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన పిన్నని యల్లయ్య(52) శుక్రవారం రాత్రి స్నానం చేయడానికి ఇంట్లో ఉన్న సంపు వద్దకు వెళ్లగా సంపు వద్ద ఉన్న మోటార్ వైరు తేలి ఉండడంతో గమనించకుండా ఆ వైరుపై మృతుడు కాలు వేసి విద్యుత్ షాక్‌కు గురై వెనక ఉన్న సంపుపై పడిపోవడంతో తలకు బలంగా గాయం తగిలి అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. మృతుని భార్య లక్ష్మి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించినట్లు, పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు మృతదేహాన్ని అందజేసినట్లు పోలీసులు తెలిపారు. మృతునికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు.

# రోడ్డు ప్రమాదానికి గురై సెర్ఫ్ సీసీ చెన్నయ్య మృతి



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : రోడ్డు ప్రమాదానికి గురై చికిత్స పొందుతూ (గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ)సెర్ఫ్ కమ్యూనిటీ కోఆర్డినేటర్(సీసీ) మృతి చెందిన సంఘటన మండల పరిధిలోని అనంతారం గ్రామంలో శనివారం చోటుచేసుకుంది. ఎస్ఐ పెరిక రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన ఐతరాజు చెన్నయ్య(49) గత 21 సంవత్సరాలుగా కమ్యూనిటీ కోఆర్డినేటర్ గా ఉద్యోగ విధులు నిర్వహిస్తూన్నారు. శుక్రవారం సాయంత్రం విధులు ముగించుకొని యధాప్రకారంగా పెన్ పహాడ్ నుండి అనంతారం గ్రామంలోని తన స్వగృహానికి ద్విచక్ర వాహనంపై తిరిగి వెళ్తున్న క్రమంలో గేదెలు అడ్డం వచ్చి ద్విచక్ర వాహనంపై నుండి పడిపోయి స్పృహ కోల్పోగా, అదే రహదారిపై వెళ్తున్న గ్రామానికి చెందిన మామిడి శ్రీరాములు, మేకల భద్రయ్య అనే వ్యక్తులు మృతున్ని గమనించి అంబులెన్స్‌లో సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా, చికిత్స పొందుతూ తెల్లవారుజామున మృతి చెందినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం అప్పగించి మృతుడి భార్య ప్రవీణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. చెన్నయ్య మృతి పట్ల సహోద్యోగులు, మహిళా సంఘాల స్త్రీలు, స్నేహితులు, గ్రామస్థులు భావోద్వేగానికి గురై మృతదేహానికి నివాళులర్పించి, కుటుంబానికి సంతాపం తెలిపారు.

# ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలు



చండూర్, మేజర్‌న్యూస్ : మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా చండూర్ మున్సిపాలిటీలో టౌన్ పార్టీ అధ్యక్షులు అనంత చంద్ర శేఖర్ గౌడ్ అద్వర్యంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చండూరు మున్సిపాలిటీలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించి తదుపరి ఇందిరాగాంధీ చౌరస్తాలో కేక్ కట్ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది. అదేవిధంగా చండూరు మున్సిపాలిటీలో గత వారంలో వర్షం కారణంగా ఇల్లు కూలిపోయిన ఇంటి యజమాని పున్న రామలింగంకు 10,000/- రూపాయలు ఆర్థిక సాయం అందించడం జరిగింది. అదేవిధంగా నిరుపేదలకు నిత్యవసర వస్తువులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొరిమి ఓంకారం వైస్ చైర్మన్ దోటి సుజాత వెంకటేష్ యాదవ్, ట్రస్మ జిల్లా అధ్యక్షులు డా కోడి శ్రీనివాసులు ఎంపీటీసీ, పల్లెవెంకన్న, మాజీ సర్పంచ్‌లు అబ్బానబోయిన లింగయ్య, నల్లగంటి మల్లేష్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు భూతరాజు వేణు, వహీద్, పున్న ధర్మేందర్, మంచుకొండ సంజయ్, పొన్నాల లింగయ్య యాదవ్ కల్లెట్ల మారయ్య, సంకోజు బ్రహ్మం, బోడ వెంకటేశం ఇరిగిరాజు ఐతరాజు మల్లేశం మల్లేశం, ఇరిగి వెంకటేష్ అన్ని గ్రామాల మాజీ సర్పంచులు గ్రామ శాఖ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

**అన్నదాన కార్యక్రమం...**



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినం సందర్భంగా చండూరు మండలం కస్తాల గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. కస్తాల గ్రామం మాజీ సర్పంచ్ బొమ్మరబోయిన ప్రేమలత సైదులు ఆధ్వర్యంలో గ్రామంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించి తన అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా బొమ్మరిపోయిన సైదులు మాట్లాడుతూ మంచి మనసున్న మహారాజు, ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన వేడుకలను నా చేతుల మీదుగా నిర్వహించడం నాకెంతో గర్వాంగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ నాతాల వనజ విష్ణువర్ధన్ రెడ్డి, రైతు సేవ సహకార సంఘం డైరెక్టర్ కట్ట బిక్షం, పంగ రామకృష్ణ, దోనాల శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

**మర్రిగూడ :** మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదిన



వేడుకలను మర్రిగూడ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల నడుమ జన్మదిన కేకును కట్ చేసి స్వీట్లు తినిపించుకున్నారు. అనంతరం ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లు, బిర్యానీ ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రాందాస్ శ్రీనివాస్, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెన్నమనేని రవీందర్ రావు, ఎంపీపీ గండికోట రాజమణి హరికృష్ణ, జెడ్పిటిసి పాశం సురేందర్ రెడ్డి, మర్రిగూడ మాజీ సర్పంచ్ మాస నిలిమ చంద్రశేఖర్, మాజీ మాల్ మార్కెట్ చైర్మన్ అనిల్ రెడ్డి, సీనియర్ నాయకులు మహేశ్వరం సతీష్, మాజీ ఎంపిటిసి వెంకటంపేట బాలయ్య, యరగండ్లపల్లి సర్పంచ్ మాడం శాంతమ్మ వెంకటయ్య, అజిలాపురం సర్పంచ్ దండేటి కార్ అనసూయ అంజయ్య, తిరుగండ్లపల్లి సర్పంచ్ అయితపాక జంగయ్య, భీమనపల్లి సర్పంచ్ శ్రీనివాస్ రెడ్డి, ఈద రాములు , కొడాల వెంకట్ రెడ్డి, వీరమల్ల లోకేష్ గౌడ్ గొట్టిముక్కల దేవేందర్, మాతంగి నవీన్, మాధగోని శ్రీను తదితరులు పాల్గొన్నారు.

**భువనగిరి :** ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి జన్మదినంను పురష్కరించకుని



భువనగిరి పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో రోగుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ జన్మదిన వేడుకలకు ముఖ్య అతిధిగా భువనగిరి మున్సిపాల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు పాల్గొన్ని కేక్ కట్ చేసి రోగులకు పండ్లు, బ్రెడ్‌లను పంపిణి చేసారు. అనంతరం మాటలాడుతు రాజగోపాల్‌రెడ్డి చేస్తున్న సేవలు మరవలేనివి అని తెల్పారు. మానవత్వానికి, సేవా గుణానికి మారు పేరు రాజగోపాల్‌రెడ్డి అని కోనియాడినారు. ఎంతో మంది నిరుపేదలను, విద్యార్ధులను ఆదుకున్న గోప్ప మనస్సు ఉన్న మహరాజు అని అన్నారు. అలాంటి వ్యక్తి రాబోవు తెలంగాణ రాష్ట్ర ఎన్నికలలో ముఖ్యమంత్రిగా చూడాలని అన్నారు. అయనకు ఎలాంటి పదవులు వచ్చిన అవి ప్రజల కోసమే తప్ప తనకుగా తాను ఉపయోగించుకోని గోప్ప వ్యక్తి రాజగోపాల్ రెడ్డి అని అన్నారు.ఈ కార్యక్రమములో ఈరపాక నరసింహ,యూత్ కాంగ్రేస్ జిల్లా అధ్యక్షులు బర్రె నరేష్, చల్లగురుగుల రఘుబాబు, కైరంకొండ రాజేంద్రప్రసాద్ తదితరులు పాల్గోన్నారు.


**భువనగిరి :** తన జీవితాంతం పేదల కోసం పరితపించే గొప్ప వ్యక్తి ఎమ్మెల్యే




రాజగోపాల్‌రెడ్డి అని కాంగ్రేస్ సీనియర్ నాయకులు ప్రమోద్ కుమార్,బర్రె జహంగీర్ అన్నారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి జన్మదినం సందర్భంగా యువజన కాంగ్రేస్ రాష్ట్ర ప్రదాన కార్యదర్శి పుట్టగిరిష్ కుమార్ ఆద్వర్యంలో స్దానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమములో పిసిసి ప్రదాన కార్యదర్శి ప్రమోద్ కుమార్ మరియు మాజీ మున్సిపాల్ చైర్మన్ బర్రె జహంగీర్ పాల్గోని కేక్ కట్ చేసి రోగులకు పండ్లు,బ్రేడ్స్‌ను పంపిణి చేసారు.అనంతరం వారు మాటలాడుతు నిత్యం పేదల కోసం జీవించే రాజగోపాల్ రెడ్డి పేదలకు తన ఆస్తులను అమ్మి ఆదుకున్న గొప్ప ప్రజా నాయకుడు అని కోనియాడినారు.బీబీనగర్‌లోని రైతుల కోసం తన సోంత నిధులతో బునాది కాలు పనులను చేయించిన మనస్సున్న మహరాజు అని తెల్పారు.భువనగిరి పార్లమెంట్ సభ్యులుగా న్న సమయంలో ఈ ప్రాంతంలో అనేక అబివృద్ధి పనులను నిర్వహించారని తెల్పారు.భువనగిరి రైల్వే స్టేషన్‌ను సుందరంగా తీర్చి దిద్దిన నాయకుడు అని అన్నారు.ఇలాంటి వ్యక్తికి రాబోయో రోజులలో మరిన్ని ఉన్నత పదవులు రావాలని ,మంచి ఆరోగ్యం ఉండాలని శ్రీలక్ష్మి నరసింహ స్వామి ఉండాలని ప్రార్ధించినట్టు తెల్పారు.ఈ కార్యక్రమములో పడిగెల రేణుక ప్రదీప్,దాసరి మధు,సయ్యద్ ముల్తానీషా,తదితరులు పాల్గోన్నారు.

# పలు శుభకార్యాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే దంపతులు

చింతపల్లి, మేజర్‌న్యూస్ : దేవరకొండ నియోజకవర్గ పరిధిలోని పలు మండలాలలో వివిధ శుభకార్యాల్లో దేవరకొండ శాసన సభ్యులు నేనావత్ బాలునాయక్ దంపతులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, మహిళలు, యువకులు తదితరులు పాల్గొన్నారు.



# మండలంలో జోరుగా సాగుతున్న ఇసుక దందా



నూతనకల్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని వెంకేపల్లి, యడవల్లి, తాళ్లసింగారం గ్రామాల లో ఎలాంటి అనుమతులు లేకుండా యదేచ్చగా ఇసుకను రవాణా చేస్తున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం. ఇసుకను అక్రమంగా తరలించడమే కాకుండా పెద్ద పెద్ద డంపులను ఏర్పాటు చేసినట్లు సమాచారం.సమాచారం తెలుసుకున్న రెవిన్యూ అధికారులు తహసిల్దార్ శ్రీనివాసరావు ఆదేశాల మేరకు ఆర్ ఐ ప్రసాద్ పలు ఇసుక డంపులను పరిశీలించి సీజ్ చేసినట్లు వారు తెలిపారు. వెంకేపల్లి గ్రామానికి చెందిన బాత్క మల్లయ్య20 ట్రాక్టర్లు, బాత్క లింగయ్య18, సైరెడ్డి శంబారెడ్డి16 ట్రాక్టర్ల ఇసుక డంపులతో పాటు గతంలో తాళ్లసింగారం గ్రామానికి చెందిన కొంతమంది ఇసుక డంపులను సీజ్ చేసినట్లు వారు తెలిపారు. సీజ్ చేసిన డంపులను త్వరలో వేలం వేయనున్నట్లు వారు తెలిపారు.

# వెన్నెల కుప్పలు కవితా సంపుటి అందజేత



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : మండల పరిధిలోని గాజులమల్కాపురం గ్రామానికి చెందిన ప్రముఖ నవలా రచయిత బెల్లంకొండ శ్రీరామ్ రాసిన వెన్నెల కుప్పలు కవితా సంపుటిని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డికి శనివారం అందచేశారు. బెల్లంకొండ శ్రీరామ్ తల్లి సోమమ్మ ఇటీవల మరణించగా విషయం తెలుసుకున్న నాగార్జునరెడ్డి బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించేందుకు విచ్చేసిన సందర్భంగా కవితా సంపుటిని అందచేశారు. ఈ సందర్భంగా నాగార్జున రెడ్డి మాట్లాడుతూ మారుమూల గ్రామంలో, నిరుపేద కుటుంబంలో జన్మించిన శ్రీరామ్ పదవ తరగతి వరకు చదివిన శ్రీరామ్ చిన్నతనం నుంచే కవితలు, నవలలు రాసే స్థితికి ఎదిగాడని, వారు రాసినా పుస్తకాలు, వామపక్ష అభ్యుదయ భావాలు కలిగిన సాహిత్యంతో కూడు కోని ఉంటుందన్నారు. సమాజంలో ఉన్న అనేక రుగ్మతలు, చెడు భావాలపైనే అయన కలంతో స్వయంగా రాసిన పుస్తకాలు పాఠకులను మనస్సుకు హత్తుకునే విధంగా కృషి చేశారన్నారు. ఇప్పటికే ఆయన రాసిన ఇతర భాషలోకి అనువాదం చేశారని తెలిసి సంతోషించామన్నారు. ప్రజా ప్రతినిధిగా గెలిచి ఎంతో నిజాయితీగా జీవితాన్ని గడిపారని నాగార్జునరెడ్డి తెలిపారు. గ్రామంలో స్వంత ఇల్లు కూడ సరిగ్గా లేని శ్రీరామ్ కు పక్క భవనాన్ని ప్రభుత్వమే నిర్మించి ఇవ్వాలని, కళాకారుల, రచయితలకు ఇచ్చే గౌరవ వేతనం ఇవ్వాలని మల్లు నాగార్జున రెడ్డి కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కోట గోపి తదితరులు పాల్గొన్నారు.

# ఉదయం 9 గంటలకు కలెక్టరేట్‌లో జాతీయ పతాకావిష్కరణ

## – కలెక్టర్ హనుమంతు కే జండగే

భువనగిరికలెక్టరేట్ మేజర్‌న్యూస్ః జూన్–2వ తేదిన తెలంగాణ అవతరణ దినోత్సవం సందర్భంగా ఉదయం 9 గంటలకు జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ కార్యలయంలో కలెక్టర్ హనుంతు కే జండగే పతాకావిష్కరణ నిర్వహిస్తున్నారు.ఆనంతరం కలెక్టర్ ప్రసంగిస్తారు.ముందుగా భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద 8 గంటలకు ఘనంగా నివాళ్లులు అర్పిస్తారు.

# మెంతి గింజలతో తెలంగాణ ఆకృతి చేసిన అంగన్‌వాఢీ టీచర్ భాగ్య



భువనగిరి మేజర్‌న్యూస్ఃమండల పరిదిలోని చందుపట్ల గ్రామములోని అంగన్‌వాఢీ కేంద్రంలో అంగన్‌వాఢీ టీచర్ భాగ్య,తెలంగాణ అవిర్భావ దినోత్సవంను పురష్కరించుకుని అంగన్‌వాఢీ కేంద్రంలో మెంతి గింజలతో తెలంగాణ ఆకృతిని పెచడం జరిగినది.ఈ సందర్భంగా గ్రామానికి పలువురు సందర్శించి,టీచర్ చిన్నారులకు చదువతో పాటు చేస్తున్న సందర్భం బట్టి పలు అంశాలపై చిన్నారులకు అవగాహన కల్పించడం ఎంతో గొప్ప విషయం అని తెల్పారు.టీచర్‌ను పలువురు అభినందించడం జరిగినది.

# టిజేయు జిల్లా అడ్వైజర్ రహీం జన్మదిన వేడుకలు



భువనగిరి మేజర్‌న్యూస్ఃయాదాద్రిభువనగిరి జిల్లా భువనగిరి పట్టణాన్నికి చెందిన ప్రముఖ న్యాయవాది మరియు టిజేయు జిల్లా అడ్వైజర్ రహీం జన్మదినం సందర్భంగా జిల్లా టిజేయు జిల్లా అధ్యక్షులు షానూర్ బాబా ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా సానూర్ బాబా మాటలాడుతు నిండు నూరేళ్లు జీవించాలని,పేదలకు మరిన్ని సేవలు చేయాలని,భగవంతుడు మంచి అరోగ్యంను ఇవ్వాలని కోరుకుంటున్నట్టు తెల్పారు.ఈ జన్మదిన వేడుకలలో యూనియన్ జిల్లా వర్కింగ్ ।పసిడెంట్ గోపరాజు వెంకన్న,జిల్లా ఉపాధ్యక్షులు మహమ్మద్ అబ్దుల్ రహమాన్,షేక్ రషీద్,శ్రీనివాస్,రమేష్,తదితర జర్నలిస్టులు పాల్గోన్నారు.

# మునగాలలో ఘనంగా అభయ ఆంజనేయ స్వామి జయంతి

## భక్తులతో కిట కిటలాడిన ఆలయాలు

## ఆలయ కమిటీల ఆధ్వర్యంలో అన్నదానాలు

మునగాల, మేజర్‌న్యూస్ : మండల కేంద్రంతో పాటు మండలంలోని పలు గ్రామాల్లో అభయ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా ఆలయాలు భక్తులతయో కిట కిటా లాడాయి.స్వామి వారికి పాలాభిషేకాలు, ఆకు పూజ లు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యం లో అన్నదానాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు,ఆలయ కమిటీ ఛైర్మన్ లు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

నడిగూడేం లో..మండల కేంద్రం తో పాటు మండలం లోని పలు గ్రామాల్లో అభయ ఆంజనేయ స్వామి జయంతి వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు.ఈ సంధర్బంగా ఆలయాలు భక్తులతయో కిట కిటా లాడాయి.స్వామి వారికి పాలాభిషేకాలు, ఆకు పూజ లు నిర్వహించారు.ఆలయ కమిటీ ఆధ్వర్యం లో అన్నదానాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో స్థానిక నాయకులు,ఆలయ కమిటీ ఛైర్మన్ లు సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# కోదాడ కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రేవూరి సత్యనారాయణచారి





కోదాడ టౌన్, మేజర్ న్యూస్ : కోదాడ కార్పెంటర్స్ యూనియన్ అధ్యక్షుడిగా రేవూరి సత్యనారాయణచారిని ఎన్నుకున్నారు. విశ్వ బ్రాహ్మణ సంఘం రాష్ట్ర నాయకులు మోత్కూరి వీరభద్రాచారి, విద్యాచారి, తల్లోజు నరసింహచారి, పూర్ణాచారి, మల్లెల అనంతచారి పాల్గొని అభినందనలు తెలిపారు. రేవూరి సత్యనారాయణచారిని ఘనంగా సత్కరించారు. పలువురు విశ్వబ్రాహ్మణ కులస్తులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిలబెట్టే భాధ్యత ప్రజాప్రతినిధులదే

## ఆర్థిక అసమానతలు పోవాలంటే ప్రభుత్వ బడులు నిలబడాలి

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి




కోదాడ, మేజర్‌న్యూస్ : ప్రభుత్వ విద్యా వ్యవస్థను నిలబెట్టే భాధ్యత ప్రజాప్రతినిధులదేనని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ నర్సిరెడ్డి అన్నారు. పబ్లిక్ క్లబ్ ఆవరణలో తెలంగాణ పౌర స్పందన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రభుత్వ బడులు నిలబడాలి – చదువులో అంతరాలు పోవాలి అనే అంశంపై మాట్లాడారు. ఆర్థిక అసమానతలు లేని సమాజం రావాలంటే ప్రభుత్వ బడులు పటిష్టంగా మారాల్సిన అవసరం ఉందన్నారు. గత పదేళ్లలో పాలకుల విధానాల కారణంగా విద్యార్థుల నమోదు లేకపోవడంతో విద్యాసంస్థలు మూతబడడం ఆందోళనకరం అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో తక్షణమే స్కావెంజర్లను నియమించాలన్నారు. కొన్ని ప్రభుత్వ పాఠశాలల్లో స్కావెంజర్లు లేకపోవడంతో ప్రధానోపాధ్యాయులే పాఠశాలల తాళాలు వేయడం, తీయడం, శుభ్రం చేయడం వంటి పనులు చేస్తున్నారని వాపోయారు. అమెరికా వంటి దేశాల్లో ప్రభుత్వ పాఠశాలలు పటిష్టంగా ఉన్నాయని గుర్తుచేశారు. రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కె.ఎ.మంగ, ఆర్.ధనమూర్తి, వెంకటరమణ, పి శ్రీనివాస్ రెడ్డి, గడ్డం వెంకటరెడ్డి పాల్గొన్నారు.

## నడిగూడేంలో ఎరువుల దుకాణాల పై

# సీడ్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు

నడిగూడేం, మేజర్‌న్యూస్ : నడిగూడేం మండల కేంద్రం తో పాటు పలు గ్రామాల్లో ఎరువులు,విత్తనాల విక్రయ దుకాణాల పై సీడ్ టాస్క్ ఫోర్స్ అధికారుల దాడులు శనివారం తనిఖీలు నిర్వహించారు.ఈ సంధర్బంగా డీలర్లు నకిలి విత్తనాలు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.విత్తనాల కృత్రిమ కొంతర సృష్టించ వద్దన్నారు. జిల్లాకు సరిపోయే విత్తనాలు ఉన్నాయని రైతులు ఆందోళన చెందవద్దాన్నారు. విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు రసీదులు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేక అధికారి వేమూరి సతీష్ కుమార్, తహసిల్దార్ హేమా మాలిని, ఎస్ఐ అజయ్ కుమార్, ఏఓ రాజగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

సూర్య



# పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది మహా కూటమే

## - రాహుల్ గాంధీనే కాబోయే భారత ప్రధాని

## - కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్



కొండమల్లేపల్లి, మేజర్న్యూస్ : 2024 పార్లమెంట్ ఎన్నికల్లో గెలిచేది మహాకూటమేనని రాహుల్ గాంధీయే భారత ప్రధాని అవుతారని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులు యేకుల సురేష్ అన్నారు. శనివారం వారు మాట్లాడుతూ దేశంలో ఏడో విడత పార్లమెంట్ ఎన్నికల ద్వారా పార్లమెంట్ 543 స్థానాలకు సార్వత్రిక ఎన్నికలు నేటితో ముగిశాయని ఏప్రిల్, మే నెల నుండి జరుగుతున్నటువంటి పార్లమెంట్ ఎన్నికల్లో మాహ కూటమి అభ్యర్థులే గెలుస్తున్నారని అన్నారు. అదేవిధంగా గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వంతో ప్రజలు అన్ని రకాలుగా విసిగిపోయారని ఎవరికీ ఏ విధమైనటువంటి ప్రయాజనాలు చేకూరలేదుఅన్నారు, యువతకు, రైతులకు, ఉద్యోగులకు, దేశ ప్రజలకు గత పది సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో చాలా నష్టం జరిగిందని, దేశాభివృద్ధి కుంటుపడిందని ప్రజలకు అన్ని రకాలుగా తీవ్ర నష్టం జరిగిందని ప్రజలందరూ గ్రహించి బిజెపి ప్రభుత్వాన్ని గద్దె దించే అందుకు కాంగ్రెస్ పార్టీ, మహాకూటమి అభ్యర్థులను గెలిపించేందుకు కంకణం కట్టుకొని వారి వారి పార్లమెంట్ స్థానాల్లో మహాకూటమి అభ్యర్థులను గెలిపించి ప్రజాస్వామాన్ని కాపాడేందుకు కదం తొక్కారన్నారు. కావున దేశంలో మహా కూటమి 300 కంటే ఎక్కువ సీట్లు సాధించి అధికారంలోకి రావడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అదేవిధంగా రాహుల్ గాంధీ జోడో యాత్ర, న్యాయ యాత్ర ద్వారా ప్రజల యొక్క సమస్యలు చాలాదగ్గర నుండి తెలుసుకొని డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ అందించిన భారత రాజ్యాంగ ప్రకారం దేశంలో ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు అన్ని వర్గాల ప్రజలకు అన్ని విధాలుగా న్యాయం చేసేందుకు, మునుపెన్నడూ లేనివిధంగా దేశాన్ని అభివృద్ధి పథంలోకి నడిపేందుకు కంకణం కట్టుకున్నటువంటి వ్యక్తి రాహుల్ గాంధీ అని, ప్రధానికి అన్ని అర్హతలు పుష్కలంగా ఉన్న వ్యక్తి ఆయనే కావునా రాహుల్ గాంధీ భారత ప్రధాని అవుతారని తెలిపారు.

# మేలైన యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు

## మండల వ్యవసాయ అధికారి పి.శ్రావణ కుమారి



చింతపల్లి, మేజర్న్యూస్ : శనివారం చింతపల్లి మండలంలోని చింతపల్లి, గోడకొండ్ల గ్రామాలలో పత్తి విత్తనాలు కొనే రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు మాట్లాడుతూ పత్తి పంటలో యాజమాన్య పద్ధతులతోనే అధిక దిగుబడులు(నీటి వసతి, విత్తే పద్ధతి, ఎరువుల యాజమాన్యం) ఆధారపడి ఉంటాయని పత్తిలో హైబ్రిడ్ రకాలన్నీ ఒకే తరహా దిగుబడులు ఇస్తాయని వర్షాధారంగా పంటను సాగు చేసే రైతులు మధ్యస్థ కాయలను ఎంపిక చేసుకోవాలని నీటి వసతి ఉన్నచోట మరియు నల్ల భూములలో పెద్ద కాయలు వచ్చే హైబ్రిడ్ రకాలను ఎంపిక చేసుకోవాలని, ఎవరు కూడా ఒకే రకమైన విత్తనాల కొరకు పోటీ పడాల్సిన అవసరం లేదని రైతులకు సూచించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు కే.శ్రీలత, నరసింహ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు





యాదగిరి కొండ, మేజర్న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి పుణ్య క్షేత్రంలో శనివారం భక్తులు స్వామివారిని దర్శించి మొక్కులు తీర్చుకున్నారు. ప్రధానాలయంలో నిత్య ఆరాధనలు కళ్యాణంతో పాటు సుదర్శన నరసింహ హెూమం పర్వాలు శాస్త్రపరంగా జరిగాయి. సుప్రభాతంతో పంచనారసింహులను మేలుకొల్పి పూజారులు ఆరతి నివేదన జరిపి ఉత్సవమూర్తులను పంచామృతంతో అభిషేకించారు. దర్శనమూర్తులకు స్వర్ణపుష్పార్చన జరిపి అలంకరించారు. వేదమంత్రాలతో సుదర్శన నారసింహ హెూమం జరిగింది. విశ్వక్సేన ఆరాధనతో పాంచరాత్ర ఆగమశాస్త్రనుసారంగా నిత్య కళ్యాణం చేపట్టారు. సాయంత్రం అలంకార సేవ ప్రతిష్టామూర్తులకు ఆరాధన జరిపారు. రాత్రి 9 గంటలకు స్వామివారికి ఆరగింపు అనగా నివేదన తదుపరి 9:45 నిమిషములకు ద్వారబంధన. శనివారం వివిధ కైంకర్యాలలో వచ్చిన ఖజానా 50,89,865.

# నిబంధనల అమలులో కొంత ఆలస్యం



యాదగిరి కొండ, మేజర్న్యూస్ : యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో జూన్ 1 అనగా శనివారం నుంచి సంప్రదాయ దుస్తులు ధరించిన భక్తులను మాత్రమే ఆర్జిత సేవలో పాల్గొనేందుకు అనుమతిస్తామని గతంలో యాదాద్రి ఆలయ ఈవో భాస్కర్ రావు వెల్లడించిన విషయం విధితమే. దానితో పాటు కొండ పైన పూర్తి స్థాయిలో ప్లాస్టిక్ ను నిషేధిస్తామని తెలిపారు. ఈ నిబంధనల అమలులో కొంత ఆలస్యం కానున్నట్లు తెలుస్తోంది. ఆలయానికి వచ్చే భక్తులు సంప్రదాయ దుస్తులను ధరించడం, ప్లాస్టిక్కు బదులు ప్రత్యామ్నాయ వస్తువుల వాడకంపై అటు భక్తులకు, ఇటు వ్యాపారులకు మరింత అవగాహన కల్పించడం అవసరమని అధికార వర్గాలు భావిస్తున్నాయి. జూన్ 2వ తేదీన అధికారులు, ఉద్యోగులు, పోలీసులు, నాయీబ్రాహ్మణులతో ప్లాస్టిక్ వ్యతిరేకంగా కొండ పైన అవగాహన ర్యాలీని నిర్వహిస్తు న్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సాధ్యమైనంత త్వరగా ఈ నిబంధనను అమలులోకి తీసుకొచ్చేలా ప్రయత్నం చేస్తున్నట్లు ఆలయఅధికారులు తెలిపారు.

# సూక్ష్మ కళాకారుడి ప్రతిభ

కోదాడ, మేజర్ న్యూస్ : పట్టణానికి చెందిన సూక్ష్మ కళాకారుడు తమలపాకుల సైదులు తన ప్రతిభను మరోసారి చాటుకున్నారు. తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా చాక్పీస్ను అమరవీరుల స్థూపం మాదిరిగా మలిచాడు. గతంలో 120 బియ్యపు గింజలపై తెలంగాణ గీతాన్ని రాసినట్లు పేర్కొన్నాడు. కాగా సైదులును పలువురు అభినందించారు.

# తెలంగాణ అమరవీరులకు ఘనంగా నివాళ్లులు అర్పించిన బీఆర్ఎస్ శ్రేణులు



భువనగిరి మేజర్న్యూస్ః బీఆర్ఎస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్రావు ఆదేశాల మేరకు తెలంగాణ దశాబ్ది ఉత్సవాల ముగింపు సందర్భంగా భువనగిరి పట్టణ మరియు మండలంనకు చెందిన పలువురు బీఆర్ఎస్ శ్రేణులు భువనగిరి పట్టణంలోని అమరవీరుల స్థూపం వద్ద ఘనంగా నివాళ్లులు అర్పించారు. ఈ కార్యక్రమములో పలువురు నాయకులు మాటలాడుతు తెలంగాణ అమరవీరుల ఆశయాలను ముందుకు తీసుకుపోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమములో నాయకులు జడల అమరేందర్ గౌడ్, కొల్పుల అమరేందర్, అంజనేయులు, చింతల కిష్టయ్య, ఆబోతు కిరణ్ కుమార్, రచ్చ శ్రీనివాస్రెడ్డి, అబ్బగాని వెంకట్, ఇట్టబోయిన గోపాల్, పంగరెక్కల స్వామి, కుశంగుల రాజు, సుదగాని రాజు నాగు, ముజీబ్ తదితరులు పాల్గొన్నారు.

# కొండమల్లేపల్లిలో ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం







కొండమల్లేపల్లి, మేజర్న్యూస్ : కొండమల్లేపల్లి పట్టణంలోని సాయికృప ఫంక్షన్ హాల్ లో ఆదర్శ విద్యా నిలయం 2003-2004 బ్యాచ్ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా జరిగింది. ఈ సమావేశానికి పూర్వ విద్యార్థులు అందరూ కుటుంబ సమేతంగా హాజరు కావడం జరిగింది. 20 సంవత్సరాల తరువాత అందరు విద్యార్థులు కలిసి మెలిసి కార్యక్రమాన్ని ముందుకు తీసుకుపోవడం జరిగింది. విద్య ద్వారా జీవితంలో ఎదిగిన ప్రతీ ఒక్కరికి పాఠశాల విద్యయే పునాది. అలాంటి పాఠశాల నుండి వారు వారు నేర్చుకున్న విద్యా బుద్దులు, పాఠశాల లోని వారి వారి జ్ఞాపకాలను నెమరువేసుకోవడం జరిగింది. 20 సంవత్సరాల తరువాత తమను గుర్తుపెట్టుకుని పిలవడం చాలా గొప్ప విషయం అని, ఒక కష్టమైన కార్యాన్ని ఇంత విజయవంతం చేయడం చాలా సంతోషం అని ఉపాధ్యాయులు పేర్కొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆదర్శ విద్యా నిలయం ప్రధానోపాధ్యాయులు వనం బిక్షపతి, కరెస్పాండంట్ వినోద, ఉపాధ్యాయులు పెద్దన్న, సోమన్న, శ్రీనివాస్, అంకం శ్రీనివాస్, యాదగిరి రెడ్డి, సీతారామ్, పాఠశాల విద్యార్థులు పాల్గొనడం జరిగింది.

# ఎస్బిఐ మేనేజర్ అనిల్ రెడ్డి బదిలీ

## సిబ్బంది ఘనంగా వీడ్కోలు

చింతపల్లి, మేజర్న్యూస్ : మాల్ ఎస్బిఐ బ్రాంచ్ మేనేజర్ ఏం.అనిల్ రెడ్డి బదిలీపై వెళ్తున్న సందర్భంగా సిబ్బంది ఘనంగా వేడుకలు ఏర్పాటు చేశారు. ఎస్.బలరాం రెడ్డి, సావంత్, ఇమ్మడి మెహర్కుమార్, శ్రీకాంత్ రెడ్డి, యాదయ్య, వంశీ తదితరులు ఉన్నారు. అదేవిధంగా శ్రీకాంత్ రెడ్డి బదిలీపై వెళ్తున్నారు.

# ఘనంగా హనుమాన్ జయంతి వేడుకలు





కోదాడ, మేజర్‌న్యూస్ : నల్లబండగూడెంలోని లింగమంతుల స్వామి గుట్టిపై ఉన్న ఆంజనేయ స్వామి విగ్రహం వద్ద జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున పూజలు చేశారు. కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. మాజీ సర్పంచ్ ముంద్రా రంగారావు, ముంద్రా రామారావు, శివరామకృష్ణ, అలసగాని శరభేశ్వరరావు, నారాయణ, రమేష్, శ్రీనివాసరావు, గోపి, నల్లపాటి ఆదినారాయణ, నల్లపాటి నరసింహారావు, ప్రతాప్ పాల్గొన్నారు.

**కోదాడ రూరల్ :** దోరకుంట గ్రామంలో 18 అడుగుల ఎత్తు గల ఆంజనేయ స్వామి





విగ్రహానికి జయంతి వేడుకల సందర్భంగా ఘనంగా పూజలు చేశారు. 108 లీటర్ల పాలతో అభిషేకాలు నిర్వహించారు. వంగీపురపు పవన్ కుమార్, అర్చకుల ఆధ్వర్యంలో అభిషేకాలు, పూజలు చేశారు. ముఖ్య అతిథులుగా కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు, మునిసిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు పాల్గొన్నారు. కమిటీ ఆధ్వర్యంలో పెద్దఎత్తున అన్నదానం నిర్వహించారు. పత్తిపాక కృష్ణ గురుస్వామి, రావెళ్ల కృష్ణారావు, మాలతి, వెంకట రమణారావు, ఉమా మహేశ్వర రావు, రామారావు, శివ, రామ్మూర్తి, రాంబాబు, సురేష్, బ్రహ్మయ్య పాల్గొన్నారు.

**భువనగిరి :** మండల పరిదిలోని అనాజీపురం గ్రామములో వెలసిన ఓలేశ్వరం స్వయంభూ శ్రీలక్ష్మీ నరసింహ స్వామి వారి ఆలయంలో నెలకొని ఉన్న 18 అడుగుల శ్రీ అభయ అంజనేయ స్వామి వారికి సహస్ర ఆకుపూజలు, కలశాభిషేకాలు, పుష్పార్చన, విశేష పూజలని ఆలయ ప్రదాన ఆర్చకులు భాస్కర్ పంతులు అత్యంత



వైభంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి యాదాద్రి జిల్లాతో పాటు ఇతర జిల్లాల నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గోన్ని స్వామి ఆశీస్సులను ఆందుకున్నారు. ఈ కార్యక్రమములో ఆలయ కమీటి చైర్మన్ సిరికొండ శ్రీనివాస్,ఆలయ కమీటి ప్రదాన కార్యదర్శి సిరికొండ అశోక్, పిట్టల శ్రీశైల్యం,ఎదునూరి నరేష్,కమీటి సభ్యులు బల్లెపల్లి మాణిక్యం, గంగాధరి మల్లేశం, గోద మల్లయ్య,కుమార్,నీలం బిక్షపతి, మిరియాల కిష్టయ్య, రా.మల్ల విజయ్, భోగ సాయి,భాత్క ఆశోక్ పాల్గోన్నారు.

**యాదగిరిగుట్ట :** యాదాద్రి భువనగిరి జిల్లా శనివారం యాదగిరిగుట్టలో



విశ్వహిందూ పరిషత్ భజరంగ్ దళ్ ఆధ్వర్యంలో హనుమాన్ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. యాదగిరిగుట్ట పట్టణంలో ప్రతిసంవత్సరం ఘనంగా నిర్వహిస్తున్న హనుమాన్ శోభా యాత్రను కొబ్బరికాయ కొట్టి హనుమన్ శోభా యాత్రను ప్రారంభించారు. యాదాద్రి కొండ కింద ఉన్న హనుమాన్ టెంపుల్‌లో ప్రత్యేక పూజలు చేసిన హనుమాన్ భక్తులు, అనంతరం యాదగిరిగుట్టలో హనుమాన్ శోభాయాత్ర నిర్వహించారు. హనుమాన్ టెంపుల్ లో ప్రత్యేక పూజల అనంతరం స్వామివారి కొత్త గుండ్లపలి ఆంజనేయ స్వామి ఆలయం నుండి నుండి కొబ్బరికాయలు కొట్టి శోభాయాత్ర ప్రారంభించారు భక్తులు. హనుమాన్, శ్రీరాముడి, చత్రపతి శివాజీ విగ్రహాలతో గుండ్లపల్లి నుంచి యాదగిరిగుట్ట మీదుగా యాదగిరిపల్లి వరకు శోభాయాత్ర కొనసాగింది. యాదగిరిగుట్టలో నలుమూలలు కలియ తిరిగిన అనంతరం యాదగిరి పెల్లి గ్రామంలో శోభాయాత్రను ముగించారు భక్తులు. హనుమాన్ జయంతి నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు తలెత్తకుండా పోలీసులు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. పోలీసుల బందోబస్తు మధ్య శోభాయాత్ర ప్రశాంతంగా ముగిసింది. ప్రత్యేకమైన బ్యాండ్, యువకుల కేరింతల మధ్య శోభాయాత్ర బ్రహ్మాండంగా జరిగింది.


**యాదగిరి కొండ :** తెలంగాణ ప్రసిద్ధ పుణ్యక్షేత్రం అయిన యాదాద్రి శ్రీలక్ష్మీ



నరసింహస్వామి ఆలయం నందు శనివారం శ్రీ ఆంజనేయ స్వామి వారి జయంతి ఉత్సవంలో భాగంగా విష్వక్సేన ఆరాధన, శ్రీ వాసుదేవ శుద్ధి పుణ్యాహ వాచనం, స్నపనము, ఆరాధన ఆంజనేయ స్వామి వారికి మన్య సూక్త పారాయణము తో పంచామృత సుగంధ, ద్రవ్యాలతో అభిషేకములు తదుపరి, లక్ష నాగవల్లి దళ పత్రములతో క్షేత్రపాలకుడుకి సహస్రనామార్చన వేద పండితులు అర్చకులు పురోహితులు పాంచరాత్ర ఆగమ శాస్త్ర ప్రకారం పూజలు జరిపారు. అర్చకులు పాతగుట్ట ఆలయం నందు కూడా యధావిధిగా ఉత్సవాల నిర్వహణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి.నరసింహమూర్తి, ఆలయ ఈవో భాస్కరరావు, శంకర్ నాయక్, భక్తులు పాల్గొన్నారు.



**నల్గొండ టౌన్ :** హనుమాన్ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణంలోని ఓల్డ్ సిటీలో గల శ్రీశ్రీశ్రీ అభయాంజనేయ స్వామి వారికి నిర్వహించిన ప్రత్యేక పూజ మరియు అభిషేకం కార్యక్రమంలో పాల్గొన్న బీజేపీ రాష్ట్ర నాయకులు, నల్గొండ పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు యాదవ్.



హనుమాన్ జయంతి సందర్భంగా నల్లగొండ పట్టణం 28 వార్డ్ హనుమాన్‌నగర్ ఆంజనేయ స్వామి ఆలయంలో హెూమం నిర్వహించి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించిన నల్లగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్లగొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గుమ్ముల మోహన్ రెడ్డి, కౌన్సిలర్ బొజ్జ శంకర్, 12వార్డ్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి మామిడి కార్తీక్, యువజన కాంగ్రెస్ నాయకులు పాదం అనిల్, రంజిత్, ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



**చింతపల్లి :** చింతపల్లి మండల వ్యాప్తంగా హనుమాన్ దేవాలయాలలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. చింతపల్లి మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు తీర్చుకున్నారు. మాల్ వెంకటేశ్వర్ నగర్‌లోని రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఉన్న హనుమాన్ దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అదేవిధంగా వింజమూరు గ్రామంలోని సాగర్ హై వే పై ఉన్న కలియుగ హరిహర క్షేత్రంలో హనుమాన్‌ని ప్రత్యేకంగా అలంకరించారు.

**హాలియా :** నల్గొండ జిల్లా నాగార్జునసాగర్ నియోజకవర్గం హాలియా మున్సిపాలిటీ



శ్రీ ఆంజనేయ స్వామి ఆలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించిన వేడుకలలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన హాలియా మున్సిపాలిటీ చైర్మన్ ఏడవెల్లి అనుపమా నరేందర్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ మోహన్ రావు, ట్రెజర్రరీ రేపల వెంకన్న, మాజీ మార్కెట్ చైర్మన్ కాకూనూరి నారాయణ, మండల పార్టీ అధ్యక్షులు కుందూరు వెంకట్ రెడ్డి, నల్గొండ జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు గౌని రాజారమేష్ యాదవ్, చిట్టిపోలు యాదగిరి, శ్రీను, బచ్చు శ్రీనివాస్, మంచుకొండ శ్రీను, సుధాకర్ రెడ్డి, అర్చకులు, భక్తులు, పట్టణ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

**గుండాల :** మండలంలోని సుద్దాల గ్రామములో ని అంజనేయ స్వామి



దేవాలయంలో హనుమాన్ జయంతి సందర్భంగా గ్రామస్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్బంగా గణపతి పూజ,స్వస్తి వచనం, మండపారాధన, అంజనేయ స్వామికి పంచామృత అభిషేకం,సింధూర పూజ,ఆకు పూజ,పంచామృత అభిషేక సహస్ర నామార్చన మొదలు విశేష పూజలు నిర్వహించారు. గ్రామములో అన్ని విధులు జై శ్రీరామ్ నినాధంతో మారుమ్రోగినది. గ్రామములోని ఇరుముడులు కట్టుకున్న వారు గ్రామములో ర్యాలిగా పోయి,గుడిలో కట్టుకుని భద్రచలం బయలుదేరినారు. ఆలయ అవరణలో భుకులకు అన్నదనం నిర్వహించారు. ఈ కార్యక్రమములో ఆలయ కమీటి చైర్మన్ ఏలే లింగం,మాజీ జెడ్‌పిటిసి గడ్డమీది పాండరి, అన్నదానం చేసిన దాత గూడ అంజయ్య కుటుంబం,గూడ బాలరాజు,గూడ సోమయ్య, గూడ యాదయ్య,తానేష్ నాగేష్,గూడ రవి,గడ్డమీది మహోదయ, నగేష్,గోపాల్ తదితరులు పాల్గోన్నారు.

# కండక్టర్ రామనాథం సేవలు అభినందనీయం



కోదాడ టౌన్, మేజర్‌న్యూస్ : కండక్టర్ రామనాథం సేవలు అభినందనీయమని ఆర్టీసీ డిపో మేనేజర్ శ్రీహర్ష అన్నారు. రామనాథం ఉద్యోగ విరమణ అభినందన వీడ్కోలు సన్మాన సభలో పాల్గొని మాట్లాడారు. ఆయనను ఘనంగా సత్కరించారు. సీఐ నాగశ్రీ, డ్రైవర్లు, కండక్టర్లు జయరాజు, బి వెంకటేశ్వర్లు, ఏబీఎన్ గాంధీ, బి చంద్రశేఖర్, బి నాగార్జున, కస్తాల శ్రీను, జిల్లేపల్లి బ్రహ్మం, నాగేశ్వరరావు, డీలర్ శ్రీను, పి బాబు, జి మాధవరావు పాల్గొన్నారు.

### ఫిలింనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలో రూ.4లక్షల విలువైన

## కోకైన్‌ను పట్టుకున్న హెచ్ఎన్ఈడబ్ల్యు -ఫిలింనగర్ పోలీసులు




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హైదరాబాద్ నార్కొటిక్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్,ఫిలింనగర్ పోలీసులు సంయుక్తంగా నైజీరియన్‌కు చెందిన డ్రగ్స్ సరఫరాదారుడిని అరెస్టుచేసి,అతనివద్దనుంచి సుమారు రూ.6,70,000ల విలువైన కొకైన్,నగదును స్వాధీనం చేసుకున్నట్లు డి.సి.పి. ఆర్.రాశ్మి పెరుమల్ తెలిపారు. ఈ కేసుకు సంబంధించిన పూర్తి వివరాలను ఆమె తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వెల్లడించారు. ..... నైజీరియన్ దేశానికి చెందిన ఓకారో కాస్‌మోస్ రాంసే (38),తాత్కలికంగా షేక్‌పేట్‌లో నివసిస్తున్నాడు. నిందితుడు 2014లో నైజీరియా దేశంనుంచి న్యూఢిల్లీకి చేరుకున్నాడని, వ్యాపారం నిమిత్తం ఇతను హైదరాబాద్‌కు వచ్చినట్లు ఆమె తెలిపారు. ఇతను ఇటీవల తిరుపూర్,తమిళనాడులో బట్టల వ్యాపారంను నైజీరియా దేశానికి ఏగుమతి వ్యాపారంచేస్తూ,2016లో గోల్కొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఇతనితోపాటు మరో నిందితుడు అబ్రహం జాకబ్ యుకోహానుకూడ అరెస్టు కావడం జరిగిందన్నారు. జైలు శిక్షా అనంతరం జైలునుంచి విడుదల అయిన తర్వాత నైజిరియా దేశంనుంచి కోకైన్ డ్రగ్స్‌ను బెంగుళూర్‌నుంచి హైదరాబాద్ నగరానికి కొకైన్‌ను సరఫరా చేసేవాడని ఆమె పేర్కొన్నారు. 2018లో తిరిగి ఇతన్ని గోల్కొండ ఎక్సైజ్ పోలీసులు కోకైన్‌ను సరఫరా చేస్తుండగా అతన్ని పట్టుకుని అరెస్టు చేయడం జరిగిందని ఆమె తెలిపారు. తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు నిందితుడిని అరెస్టు చేసి,అతనివద్దనుంచి సుమారు ఏడు లక్షల విలువైన కొకైన్,సెల్ ఫోన్లు,ఇతర వస్తువులను స్వాధీనం చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. ఈ దాడి కేసులో ఇన్‌స్పెక్టర్ కె. శ్రీనివాస్,జి.ఎస్. డేనియల్, ఎస్.ఐ. వెంకట రాములు, ఫిలింనగర్ ఇన్‌స్పెక్టర్ ఎం. శ్రీనివాస్,పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## మర్డర్ కేసును ఛేధించిన టాస్క్‌ఫోర్స్ పోలీసులు.....ఐదుగురి నిందితుల అరెస్టు



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః హత్య కేసును టాస్క్‌ఫోర్స్ పోలీసులు ఛేధించి,ఈ కేసుతో సంబంధం ఉన్న ఐదుగురు నిందితులను అరెస్టుచేసి,వారివద్దనుంచి కంట్రీ మేడ్ పిస్టోల్, ఐదు రౌండ్లు,నాలుగు పెద్ద కత్తులను స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు. రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ షేఖ్ ఇర్ఫాన్ అహ్మద్ (27),కాళి మందిర్‌లోని పీరం చెరువుకు చెందిన రౌడీషీటర్ మహ్మద్ ఆరిఫ్ (27),బాలాపూర్‌లోని మహ్మద్ నగర్‌కు చెందిన మాదన్నపేట్ రౌడీషీటర్ మహ్మద్ అక్బర్ పాష (28),డబీర్‌పురా దర్వాజాకు చెందిన మీర్‌చౌక్ పోలీస్ స్టేషన్ రౌడీషీటర్ సయ్యద్ అబ్దుల్ రహీమ్ కైజర్ యాఖుబీ (23),లంగర్‌హౌజ్‌లోని బాగ్దాద్ కాలనీకి చెందిన లంగర్‌హౌజ్ రౌడీషీటర్ షేక్ ఇస్మాయిల్ (27)లమీద పలు పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు ఉన్నాయని,వీరి తప్పించుకుని తిరుగుతున్నట్లు,వీరిమీద నాన్ బెయిబుల్ వారంట్లు ఉన్నట్లు ఆమె తెలిపారు. సౌత్ వెస్ట్ టాస్క్‌ఫోర్స్ టీమ్ షేఖ్ ఇస్మాయిల్ ఆదిల్ పేరుగాంచిన క్రిమినల్ రౌడీషీటర్‌అని, ఇతనిమీద 16 మర్డర్ కేసులు, చోరీ కేసులుకూడా గ్రేటర్ హైదరాబాద్‌లోని మూడు పోలీస్ కమీషరేట్ల పరిధిలోని పోలీస్ స్టేషన్లలో క్రిమినల్ కేసులు ఉన్నాయని ఆమె పేర్కొన్నారు. తమ పోలీసులకు అందిన విశ్వాసనీయమైన సమాచారం మేరకు తమ పోలీసులు తప్పించుకుని తిరుగుతున్న రౌడీషీటర్లను అదుపులోకి తీసుకుని రిమాండ్‌కు తరలించినట్లు డి.సి.పి. రాశ్మి పెరుమల్ తెలిపారు.

# గొర్రెల పథకం కుంభకోణంపై సమగ్ర దర్యాప్తు జరపాలి

### - దోషులను కఠినంగా శిక్షించాలి - సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్. బాలమల్లేష్.



హైదరాబాద్, మేజర్ న్యూస్ : గొర్రెల పథకం కుంభకోణంపై కాంగ్రెస్ ప్రభుత్వం సమగ్ర దర్యాప్తు జరిపి దోషులను కఠినంగా శిక్షించి లబ్ధిదారులను ఆదుకోవాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గతంలో టిఆర్ఎస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రంలో గొర్రెల పంపిణీ పథకం పెద్ద ఎత్తున చేపట్టిందని, అయితే ఈ పథకం అమల్లో నిధులు దారి మళ్ళించడంతో అసలు గొర్రెల విక్రయించిన రైతులకు డబ్బులు ఇవ్వకుండా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఆర్థిక కుంభకోణానికి తెరలేపారని పేర్కొన్నారు. రంగారెడ్డి జిల్లా మంచాల ప్రాంత లబ్ధిదారులకు గొర్రెల పంపిణీ చేసేందుకు ఆంధ్రప్రదేశ్ లని పల్నాడు జిల్లా అంగలూరు కు చెందిన 18 మంది గొర్రెల సరఫరాదారులను అంగలూరు కు చెందిన 18 మంది గొర్రెల సరఫరాదారులను సంప్రదించి పశు వైద్య శాఖ అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై ఒక్క యూనిట్కు 1.58 లక్షల చొప్పున కొనుగోలు చేసి అయితే ఇందుకు సంబంధించిన డబ్బులు విక్రయించిన రైతుకు ఇవ్వకుండా అధికారులు కాంట్రాక్టర్లు కుమ్మక్కై కుంభకోణాలకు పాల్పడ్డారు. మొత్తం 2.10 కోట్లు గొర్రెల సరఫరా రైతుల పేరిట కాకుండా బినామీల పేరు మీద చెక్కులు మంజూరు చేసి ఆ సొమ్మును కాజేశారని పేర్కొన్నారు. ఇది ఒక ప్రాంతం కాకుండా తెలంగాణ రాష్ట్రంలో అనేక జిల్లాలలో గొర్రెల కాపరులతో డీడీలు కట్టించుకుని వారికి గొర్రెలు అందజేయకుండా అనేక అక్రమాలకు పాల్పడినారు. ఈ మొత్తం వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించాలి. డీడీలు కట్టిన గొర్రెల కాపరులకు గొర్రెలు అందజేయాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్ బాల మల్లేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గం అసెంబ్లీ కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు-కె. మహిపాల్-బి. సంధ్య



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః మే,13వ తేదిన జరిగిన హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గంలోని చాంద్రాయణ్‌గుట్ట అసెంబ్లీ సెగ్మెంట్‌లో ఎన్నికల కౌంటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేస్తున్నట్లు నియోజకవర్గం ఎన్నికల ఏ.ఆర్.ఓ. కె. మహిపాల్, నియోజకవర్గం ఎన్నికల స్పెషల్ ఆఫీసర్,బల్దియా జాయింట్ కమీషనర్ బి. సంధ్యలు తెలిపారు. శనివారం నిజాం కాలేజీలోని ఎన్నికల కౌంటింగ్ స్ట్రాంగ్ రూమ్‌లోగల కార్యాలయంలో వారు "మేజర్‌న్యూస్"కు ఎన్నికల కౌంటింగ్‌కు సంబంధించిన పూర్తి వివరాలు వెల్లడించారు. చాంద్రాయణ్‌గుట్ట అసెంబ్లీ నియోజకవర్గంలో ఎన్నికల్లో పోలైన ఓట్లను లేక్కించడానికి 14 టెబుళ్ళను,22 రౌండ్లు ఉంటాయని,ప్రతి రౌండ్‌కు 14 పోలింగ్ స్టేషన్లకు సంబంధించిన ఓట్లను లేక్కించడం జరుగుతుందన్నారు. ఎన్నికల కౌంటింగ్‌లో కూర్చొనే అభ్యర్థుల ఏజెంట్లకు గుర్తింపు కార్డులను జారీ చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. అందుకుగాను తాము ప్రత్యేకంగా ఏవరైతే కౌంటింగ్ కేంద్రంలో కూర్చొనే ఏజంట్లకు సంబంధించిన పూర్తి వివరాలు,వారిమీద గతంలో ఏదైనా నేర చరిత్ర ఉందా! లేదా ! తెలుసుకునేందుకు స్థానికంగానున్న పోలీసు స్టేషన్‌నుంచి పూర్తి విచారణ జరిపించిన తర్వాతనే,వారినుంచి పూర్తి నివేదికను స్వీకరించిన తర్వాతనే ఏజంట్లకు తగిన గుర్తింపు కార్డును జారీ చేస్తున్నట్లు వారు తెలిపారు. ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ఈనెల 4వ తేదిన ఉదయం 8.00 గంటలనుంచి ప్రారంభం అవుతుందని, ఓట్ల లేక్కింపు మధ్యాహ్నం కల్లా పూర్తి అవుతుందన్నారు. చాంద్రాయణ్‌గుట్ట నియోజకవర్గంలో 305 బూత్‌లు ఉన్నాయని, ఈ ఎన్నికల్లో మొత్తం 1,71,826 ఓట్లు పోలైనట్లు,ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో ముగిసేవిధంగా అన్ని పార్టీల అభ్యర్థులు, ఇండిపెండెంట్ల అభ్యర్థులు పూర్తిగా సహకరించాలని వారు కోరారు.

## శ్రీ హనుమాన్ భక్తమండలి ఆధ్వర్యంలో ఘనంగా జయంతి వేడుకలు



జీడిమెట్ల మేజర్ న్యూస్ : 132 జీడిమెట్ల డివిజన్ పరిధిలోని కుత్బుల్లాపూర్ గ్రామంలో శ్రీ వేణు గోపాలస్వామి ఆలయంలో శనివారం శ్రీ హనుమాన్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శ్రీ హనుమాన్ భక్తమండలి వారి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ జయంతి ఉత్సవాలకు, వారి యొక్క ఆహ్వానం మేరకు ముఖ్య అతిథిగా రంగారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కె.యం.ప్రతాప్ విచ్చేసి ఆంజనేయ స్వామివారిని దర్శించుకుని, స్వామికి ప్రత్యేక పూజా కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతాప్ మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు హనుమాన్ జయంతి శుభాకాంక్షలను తెలియచేశారు. శ్రీ ఆంజనేయ స్వామి ప్రజలందరికీ శక్తిని, ధైర్యాన్ని ప్రసాదించాలని కోరుకున్నానన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీ హనుమాన్ భక్తమండలి కార్యవర్గ సభ్యులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### లోక్‌సభ ఏన్నికల కౌంటింగ్ రోజున గోల్కొండ డివిజన్‌లో భారీ పోలీసు బందోబస్తు- గోల్కొండ ఏ.సి.పి. మహ్మద్ ఫయాజ్



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః జూన్,4వ తేదిన జరిగే లోక్‌సభ ఏన్నికల కౌంటింగ్‌ను పురస్కరించుకుని గోల్కొండ డివిజన్ పరిధిలోని ప్రాంతాల్లో ఏలాంటి సంఘటనలు చోటుచేసుకోకుండా ఉండేందుకుగాను,ముందు జాగ్రత్తగా పోలీసు బందోబస్తును ఏర్పాటు చేశబూమని గోల్కొండ డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ ఫయాజ్ తెలిపారు. ఏన్నికల ఫలితాల సమయంలో ఏ పార్టీకి చెందిన వారైన,శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే,ఊరుకు నేదిలేదని,ఆలాంటివారిమీద కఠినంగా వ్యవహారిస్తామని ఆయన హెచ్చరించారు. సమస్యాత్మక ప్రాంతాలమీద తమ పోలీసులు గట్టి నిఘాను ఉంచినట్లు, అన్ని పార్టీల నేతలు,బస్తీ సంఘాల నేతలు,ప్రజలందరు,విధి నిర్వహణలనున్న తమ పోలీసులకు పూర్తిగా సహకరించాలన్నారు.

## ఆసిఫ్‌నగర్ మండల రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ కిష్టయ్యకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమం



సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః గత కొన్ని ఏళ్లుగా ఆసిఫ్‌నగర్ మండల కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా విధులు నిర్వహించిన కిష్టయ్య శుక్రవారం పదవీ విరమణ చేశారు. ఈ సందర్భంగా మండల కార్యాలయంలో కార్యాలయ అధికార,సిబ్బందికల్సి పదవీ విరమణ చేసిన కిష్టయ్యకు ప్రత్యేకంగా శాలువాకప్పి ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ సిరిప్రగడ జ్యోతి,డిప్యూటీ తహసిల్దార్ గంగా ప్రసాద్ ప్రత్యేకంగా కిష్టయ్యను సత్కరించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల సిబ్బంది పాల్గొన్నారు.



# కార్మిక శాఖలో ఖాళీ పోస్టులు నింపాలి

## దండంపల్లి సతయ్య

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రంలో ఏర్పడిన నూతన ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి ఖాళీ ఉద్యోగ పోస్టులను భర్తీ చేయాలని సిఐటి యు జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య డిమాండ్ చేశారు. శనివారం సుందరయ్య భవన్లో కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) నలగొండ పట్టణ విస్తృత సమావేశం జరిగింది. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ వేలాదిమంది భవన నిర్మాణ కార్మికులు లేబర్ కార్డుల కోసం మ్యారేజ్ గిఫ్ట్ ప్రసూతి సహాయం, సాధారణ ప్రమాదవశాత్తు మరణాలకు దరఖాస్తులు చేసుకున్న వాటిని పరిశీలించి పరిష్కరించడానికి లేబర్ అధికారుల పోస్టులు ఖాళీగా ఉండడంతో తీవ్ర ఇబ్బందులు అవుతున్నాయని ఉన్నారు. ప్రభుత్వం వెంటనే కార్మిక శాఖను సమీక్షించి అవసరమైన సిబ్బందిని వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. గతంలో మంత్రి హామీ ఇచ్చిన విధంగా భవన నిర్మాణ కార్మికులకు మోటార్ సైకిళ్లు ఇవ్వాలని, 50 సంవత్సరాలు నిండిన నిర్మాణ కార్మికులకు నెలకు 6000 పెన్షన్ ఇవ్వాలని, ప్రమాదవశాత్తు మరణించిన వారికి 10 లక్షలు, సాధారణ మరణానికి ఐదు లక్షలు వివాహ,ప్రసూతి కానుక లక్ష రూపాయలు పెంచాలని డిమాండ్ చేశారు. ఇల్లు లేని నిర్మాణ కార్మికులకు ఇందిరమ్మ ఇళ్లలో మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని, ప్రభుత్వ కార్యాలయాల నిర్మాణంలో కార్పెంటర్ పనులను కాంట్రాక్టర్లు కాకుండా నేరుగా కార్మికులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. తెలంగాణ కమ్మరి వడ్రంగి కార్పెంటర్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) పట్టణ అధ్యక్షులు సరివోజు సైదాచారి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో పట్టణ కార్యదర్శి ప్రభు చారి నాయకులు కావలపల్లి సురేష్, బైరోజు ఆంజనేయులు, మొపూరి వెంకటాచారి, కంచర్ల మధన చారి శంకరాచారి తదితరులు పాల్గొన్నారు.

# రైతుపై తూటా

చందంపేట, మేజర్‌న్యూస్ ః రైతాంగ ఆత్మహత్యలు నివారిస్తామని, రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని హామీలిచ్చి కేంద్రంలోను, మధ్యప్రదేశ్‌లోను అందలమెక్కిన బీజేపీ ప్రభుత్వాలు అన్నదాతలపైనే తుపాకీ ఎక్కుపెట్టడం హేయమైన చర్య. ఒకవైపు కార్పొరేట్లకు ఊడిగం చేస్తూ మరో వైపు రైతులను పిట్టలను కాల్చినట్టు కాల్చిపడేసిన పాలకుల కిరాతకాన్ని ఎంత ఖండించినా తక్కువే. మధ్యప్రదేశ్‌లో రైతులు తాము పండించిన పంటకు మద్దతు ధర కావాలని అడిగారు. ఎన్నికల ముందు బీజేపీ ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని మాత్రమే వారు కోరారు. రైతులపైకి పోలీసులను ఉసిగొల్పి ఆరుగురిని పొట్టనబెట్టుకోవడం దుర్మార్గం. సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవడం ప్రజాస్వామ్య వ్యవస్థలో ఏ ప్రభుత్వమైనా నిర్వర్తించాల్సిన కనీస బాధ్యత. దీనిని విస్మరించి నిరంకుశంగా అణచివేయాలని చూడడం అప్రజాస్వామికం. మధ్యప్రదేశ్‌లో మొదట ఒక జిల్లాలో ప్రారంభమైన రైతుల ఆందోళన క్రమంగా రాష్ట్రంలోని మిగతా అన్ని జిల్లాలకు విస్తరించింది. మందసోర్, పిప్లియామండీ ప్రాంతాల్లో ప్రభుత్వం తీవ్ర నిర్బంధాన్ని ప్రయోగించి రైతుల పోరాటాన్ని అణచివేయాలని చూసింది. ఈ పాపంలో శివరాజ్ సింగ్ చౌహాన్ ప్రభుత్వంతో పాటు కేంద్ర ప్రభుత్వానికీ వాటా వుంది. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేండ్లు గడిచినా రైతాంగాన్ని ఆదుకునేందుకు ఎలాంటి చర్య తీసుకోలేదు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీ కూడా అమలు చేయలేదు. నయా ఉదారవాద విధానాలతో ఇప్పటికే సంక్షుభితంగా మారిన వ్యవసాయరంగం మోడీ ప్రభుత్వ నిర్వాకం వల్ల మరింత తీవ్ర సంక్షోభంలోకి నెట్టబడింది. మధ్యప్రదేశ్‌లో కాల్పులు దీనికి పరాకాష్ట. కేవలం ఒక్క మధ్యప్రదేశ్‌లోనే కాదు, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోను, దాని మిత్రపక్షాలు అధికారంలో వున్న రాష్ట్రాల్లోను రైతు వ్యతిరేక విధానాలు ఉధృతంగా అమలవుతున్నాయి. మొత్తం రైతు ఆత్మహత్యల్లో 60శాతం దాకా ఈ రాష్ట్రాల్లోనే చోటు చేసుకున్నాయని అధికారిక గణాంకాలే వెల్లడిస్తున్నాయి. మొదట గుజరాత్ రైతాంగం వీధుల్లోకి వచ్చింది. నేడు మహారాష్ట్రలో రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయి. ఒక రకంగా చెప్పాలంటే ఈనాడు బీజేపీ ప్రభుత్వ విధానాలపై ఈ దేశ రైతాంగం తిరుగుబాటు చేస్తోంది. మధ్యప్రదేశ్‌లో రైతాంగ పోరాటం, మహారాష్ట్రలో రైతులు వారం రోజుల పాటు నిర్వహించిన సమ్మె, రాష్ట్ర బంద్ అసాధారణమైనది. మధ్యప్రదేశ్, మహారాష్ట్ర అనే కాదు, మిగతా రాష్ట్రాల్లోనూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాలపై రైతాంగంలో ఆగ్రహం రగుల్కొంటోంది. చత్తీస్‌ఘడ్, హర్యానా, జార్ఖండ్‌ల్లో రైతాంగ పోరాటాలు సాగుతున్నాయి. రైతుల పోరాటానికి బాసటగా నిలవాలని సామాజిక కార్యకర్త అన్నా హజారేను రైతు సంఘాలు కోరగా ఆయన అందుకు నిరాకరించారు. ఇది ఆయన సంకుచిత ధోరణికి నిదర్శనం. ఎఐకెఎస్, ఇతర రైతు సంఘాల ఆధ్వర్యాన మహారాష్ట్ర రైతులు పట్టుదలతో పోరాడుతున్నారు. రైతులు తమ నిరసనలో భాగంగా వ్యవసాయోత్పత్తులను పట్టణాలకు సరఫరా చేయడానికి నిరాకరిస్తున్నారు. వాటిని రోడ్లపై పారబోస్తున్నారు. మహారాష్ట్రలోని ఫడ్నవీస్ ప్రభుత్వం రైతులతో చర్చించి సామరస్యంగా దీనిని పరిష్కరించుకోవడానికి బదులు ఈ ఉద్యమాన్ని అణచివేయాలని చూడడం అవివేకం. తమిళనాడులో 140ఏండ్లలోనే అతి పెద్దకరువు గత సంవత్సరం చోటు చేసుకుంది. ఈ కరువు బారిన పడి ఇప్పటివరకు 400మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారు. ఈ విపత్కర పరిస్థితినుంచి తమిళనాడును ఆదుకునేందుకు 40వేల కోట్ల ప్యాకేజీ కావాలని తమిళనాడు రైతులు నలభై రోజులకుపైగా ఆందోళన నిర్వహించారు. రాజధాని ఢిల్లీలో దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు. రైతులు ఎంత ఘోషించినా రుణమాఫీ చేసే ప్రసక్తే లేదని కేంద్ర ఆర్థిక మంత్రి అరుణ్‌జైట్లీ తెగేసి చెప్పారు. కరువుతో అల్లాడుతున్న తమిళనాడుకు ఇంతవరకు పైసా కూడా సాయం చేయలేదు. పైగా సుప్రీం కోర్టులో దీనిపై కేంద్రం తన వాదన వినిపిస్తూ తమిళనాడులో రైతులెవరూ ఆత్మహత్య చేసుకోలేదని చెప్పింది. ఇది తమిళప్రజలతో క్రూర పరిహాసమాడటమే. రైతులను ఉద్ధరించేందుకే తెచ్చానని ఘనంగా చెప్పుకున్న ప్రధానమంత్రి ఫసల్ బీమా యోజన రైతులకు అక్కరకు రాలేదు. కానీ కార్పొరేట్ బహుళజాతి కంపెనీలకు దండిగా కాసులపంట పండించింది. ఫసల్ బీమా యోజన కింద 2016-17లో ప్రయివేట్ బీమా కంపెనీలు ప్రీమియం రూపంలో రైతుల నుంచి 21,500 కోట్లు దండుకున్నాయి. గత ఖరీఫ్ సీజన్‌లో రైతులు పరిహారం కింద 4,270 కోట్లు క్లెయిమ్ చేయగా, 714 కోట్లు మాత్రమే ఇచ్చాయి. దీనిని బట్టి ఈ ఫసల్ బీమా యోజన ఎవరికోసం ఉద్దేశించిందో ఇట్టే అర్థమవుతోంది. వ్యవసాయరంగంలోకి విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులను ఆహ్వానించడం, మేడ్ ఈజీ బిజినెస్ వంటి విధానాల ద్వారా మోడీ సర్కార్ ఈ రంగాన్ని మరింత సంక్షోభంలోకి నెడుతున్నది. దీనికి వ్యతిరేకంగా గ్రామీణ పేదలు, రైతులు, వ్యవసాయ కూలీలు, ఆదివాసీలు సమైక్య పోరాటాలను ఉధృతం చేయడం ఒక్కటే మార్గం.

# వివక్ష లేని సమాజం కోసం

సమాజంపై అవగాహన ఎందరికో ఉండొచ్చు... మార్చాలనే తపన కొందరికే ఉంటుంది. అలా తపించే వారిలో ప్రొఫెసర్ లక్ష్మి ఒకరు. సమానత్వం, వివక్ష లేని మరో సమాజం కోసం నిరంతరం పోరాడుతున్నారు. విద్యార్థి దశ నుంచే హ్యూమనిస్టుగా, యాక్టివిస్టుగా స్త్రీ సమానత్వం కోసం గొంతు విప్పారు. ఉస్మానియా ఆర్ట్స్ కాలేజీకి మొదటి మహిళా ప్రిన్సిపల్‌గా చరిత్ర సృష్టించారు. రిటైర్‌మెంట్ తర్వాత కూడా స్త్రీ సమస్యలపై తన పోరాటం ఆపలేదు. ముఖ్యంగా ఇటీవల రాష్ట్రంలో పెట్రేగుతున్న కుల దురహంకార హత్యలకు వ్యతిరేకంగా తన గొంతు విప్పుతున్న ఆమెతో మానవి సంభాషణ...

ఇటీవల మన రాష్ట్రంలో కులదురహంకార హత్యలు బాగా జరుగుతు న్నాయి. వీటికి కారణం ఏమిటి?

ఇవి గతంలో కూడా ఉన్నాయి. అయితే బయటకు వచ్చే వాటి సంఖ్య చాలా తక్కువ. ఇప్పుడు మీడియా పెరిగిపోవడం వల్ల బయటకు ఎక్కువగా వస్తున్నాయి. కులం, మతం, మూఢనమ్మకాలు, సంప్రదాయాలు, ఇలా వీటన్నింటి వల్ల తల్లిదండ్రులు, కులపెద్దలు పిల్లల ఇష్టాలను అంగీకరించడం లేదు. రోజురోజుకు సమాజంలో కుల సమస్య పెరిగిపోతుంది. అందుకే ఈ హత్యలు జరుగుతున్నాయి.

ఈ వివాహాల వల్ల అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యలు?

మొదట తల్లిదండ్రులు ఆమె ప్రేమను అంగీకరించరు. ఇంట్లో వాళ్ళ ఇష్టాన్ని కాదని పెండ్లి చేసుకుంటే ఇల్లు వదిలి వెళ్ళిపోవాలి. సమాజం కూడా అమ్మాయి నిర్ణయాన్ని స్వాగతించదు. ఇలాంటి పరిస్థితుల్లో ఒక్కరికైనా ఉద్యోగం లేకపోతే బతకడం కష్టం. ఆర్థిక ఇబ్బందులు వస్తాయి. ఈ ప్రభావం అమ్మాయిలపైనే ఎక్కువగా ఉంటుంది.

అసలు తమ జీవిత భాగస్వామిని ఎంచుకునే అవకాశం అమ్మాయిలకు ఎంత వరకు ఉందంటారు?

ఈ పితృస్వామ్య సమాజంలో ఆడపిల్లతో పాటే ఆంక్షలు, కట్టుబాట్లు కూడా వుడతాయి. ఎలాంటి బట్టలు వేసుకోవాలి?, ఎలా మాట్లాడాలి?, ఏం తినాలి?, ఎంత తినాలి? వరకు అన్నీ ఆంక్షలే. పెండ్లి సంబంధం వస్తే 'ఈ అబ్బాయి నాకు ఇష్టం లేదు' అని అంటే 'నోరుమూసుకో ఇంకెవరికీ చెప్పకు, నీ చెల్లెళ్ళకు పెండ్లి కాదు' అంటారు. రాజ్యాంగం ప్రకారం వివాహానికి సంబంధించి సమ్మతి హక్కు అమ్మాయికి ఉంది. కానీ దాన్ని ఎవ్వరూ పట్టించుకోరు. అమ్మాయికి జీవిత భాగస్వామిని ఎంచుకునే హక్కు, భావప్రకటనా స్వేచ్ఛ కల్పించాలి.

తల్లి ఇంటి పేరు, కులం పెట్టుకోవడంలో ఎన్నో ఆటంకాలు ఉన్నాయి. దీని గురించి మీరేమంటారు?

ఏ బిడ్డకైనా తల్లి ఒక వాస్తవం, తండ్రి ఓ నమ్మకం. తొమ్మిది నెలలు మోసిన తల్లి కులం బిడ్డకు వర్తించదంటారు. ఇది సరైనది కాదు. గతంలో స్కూల్లో తండ్రిపేరే అడిగేవారు. కానీ మహిళా ఉద్యమాల ఫలితంగా తల్లిపేరు కూడా చేర్చు కోగ లిగాం. అలాగే ఓ కేసులో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం పిల్లలు తల్లిదండ్రుల కులాల్లో తమకు ఇష్టమైన ఏ కులాన్నైనా పెట్టుకోవచ్చు.

మొదటి నుంచి మానవీయ విలువలతో పెరిగారు. మీ బాల్యం ఎలా గడిచింది?

మాది మిర్యాలగూడ. అక్కడే వుట్టి, పెరిగాను. అమ్మ విరాటమ్మ, నాన్న రామచంద్రయ్య. ఇద్దరూ వ్యవసాయం చేస్తారు. అమ్మ చాలా కష్టపడేది.

మా ఇంట్లో అన్ని కులాల వారినీ సమానంగా చూసేవారు. మేము ఎనిమిది మంది సంతానం. మా అమ్మ చదువు కోలేదు. నాన్న కొద్దిగా చదువుకు న్నారు. కానీ.. సామాజిక అవగాహనతో మమ్మల్ని చదివించారు. అయితే పదో తరగతి పూర్తి కాగానే ఆడపిల్లకు పెండ్లి చేయాలి అని భావించే పల్లెటూరు మాది. నాకూ అలాగే చేయాలనుకున్నారు. అయితే నేను ఒప్పుకోలేదు. స్కూల్ టాపర్ కావడంతో అన్నయ్యలు సపోర్ట్ ఇచ్చి ఇంటర్‌లో చేర్చారు. తర్వాత ఖమ్మంలో మా అన్నయ్య ఇంట్లో ఉండి అక్కడే డిగ్రీ చేశాను. మళ్ళీ ఇంటికి వెళితే పెండ్లి చేస్తారని అటునుంచి అటే స్నేహితులతో కలిసి హైదరాబాద్ వెళ్ళి పీజీకి ఎన్‌ట్రన్స్ రాశాను. మా ఊరి నుంచి ఎంట్రన్స్ రాసిన వారిలో యూనివర్సిటీలో సీటు వచ్చింది నాకొక్కదానికే. దాంతో ఊళ్ళో అందరూ మెచ్చుకున్నారు. దాంతో అమ్మానాన్నలు గర్వపడ్డారు. నేను ధైర్యం చేసి ఇంటికి వెళ్ళి డబ్బులు తెచ్చుకుని పీజీ పొలిటికల్ సైన్స్‌లో చేరాను. అలా మా కుటుంబంలో ఉన్నత విద్యను చదివిన మొదటి ఆడపిల్లను నేనే.

టీచింగ్‌వైపుకు ఎందుకు వచ్చారు?

పీజీ పూర్తి చేసిన తర్వాత బ్యాంక్ ఉద్యోగం కూడా వచ్చింది. కానీ ఆ టేబుల్ వర్క్ చేయడానికి మనసు అంగీకరించలేదు. ఎమ్‌ఫిల్‌లో చేరాను. తర్వాత 'మహిళా నాయకత్వం' అనే అంశంపై పీహెచ్‌డీ చేశాను. ఎప్పటికైనా అవినీతి ఉండని జాబ్ చేయా లనుకున్నాను. అప్పట్లో అలాంటి జాబ్ టీచింగ్. దాంతో ఇక టీచింగ్ చేయాలని నిర్ణయించుకున్నాను. ఈ వృత్తిలోకి వచ్చిన తర్వాత యంగ్ టీచర్, బెస్ట్ టీచర్ అవార్డు తీసుకున్నాను. 2002లో ప్రొఫెసర్‌గా, తర్వాత ఆర్ట్స్ కాలేజీ ప్రిన్సిపల్‌గా బాధ్యతలు నిర్వహించాను.

మరి యాక్టివిస్టుగా ఎలా మారారు?

విద్యార్థినిగా లేడిస్ హాస్టల్ వార్డెన్‌గా బాధ్యతలు చూసేదాన్ని. అక్కడే అనేక విద్యార్థి సంఘాలతో పరిచయాలు ఏర్పడ్డాయి. మా హాస్టల్లో పని చేసే వర్కర్లు ఉండే బస్తీలకు వెళ్ళి వాళ్ళకు అక్షరాలు నేర్పించేవాళ్ళం. యూనివర్సిటీలో ఏ అన్యాయం జరిగినా వ్యతిరేకించేవాళ్ళం. సమస్య పరిష్కారమయ్యే వరకు పోరాటం చేసేవాళ్ళం. జెండర్ సమస్యపై, సేవ్ గర్ల్ చైల్డ్ లాంటి ఎన్నో కార్యక్రమాలు చేశాం. ఉమెన్స్ స్టడీ సెంటర్ డైరెక్టర్‌గా మరెన్నో కార్యక్రమాలు చేశాం. ముఖ్యంగా అమ్మాయిలకు లీగల్, సోషల్ కౌన్సెలింగ్ ఇచ్చేవాళ్ళం.

మీదీ కులాంతర వివాహమే కదా, ఏమైనా సమస్యలు ఎదుర్కొన్నారా?

సమస్యలేమీ లేవు. మా వారి పేరు శివాజీ. ఆయన నాతో పాటు పీహెచ్‌డీలో చేశారు. దండలు కూడా మార్చుకోకుండా రిజిష్టర్ ఆఫీస్‌కు వెళ్ళి సంతకాలు పెట్టి వచ్చేశాం. పెద్దలు మాత్రం రిసెప్షన్ ఏర్పాటు చేశారు. ఆయనా లెక్చరర్‌గా చేసేవారు. అది మానేసి ప్రస్తుతం 'సర్వ' అనే సోషల్ ఆర్గనైజేషన్‌లో పని చేస్తున్నారు. గ్రామాల్లో దళితులు, చెంచుల అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారు. మాకు ట్రిపులెట్ బేబీస్. ముగ్గురు బాబులు. ప్రస్తుతం ఇంటర్ పూర్తి చేసి పై చదువులకు సిద్ధంగా ఉన్నారు.

ఇన్ని బాధ్యతలు నిర్వర్తించారు. మీరెప్పుడైనా జెండర్ సమస్యను ఎదుర్కొన్నారా?

నేను స్ట్రాంగ్. అందుకే నా జోలికి ఎవ్వరూ రారు. అయితే యూనివర్సిటీలో జెండర్ సమస్యలు చాలా ఉన్నాయి. వీటిపై కచ్చితంగా పని చేసేవాళ్ళం. ఇప్పటికీ చేస్తున్నాం.

సరైన గైడెన్స్ ఇస్తే...

మహిళలు ఓ వ్యక్తిత్వంతో పెరగాలి. చదువుకోవాలి. స్వతంత్రంగా బతికే హక్కు ఉంది అని నమ్మాలి. నీ శరీరంపై నీకు హక్కు ఉండాలి. తనలో ఉన్న శక్తిని గుర్తించాలి. నేను ఆడపిల్లను అనే భావనను పక్కన పెట్టాలి. శారీరకంగా, మానసికంగా స్ట్రాంగ్‌గా ఉండాలి. నా కెరీర్‌లో ఎంతో మంది విద్యార్థులను చూశాను. యువతకు సరైన గైడెన్స్ ఇస్తే మంచి దారిలో వెళతారు. నా దృష్టిలో టీచర్ అంటే పుస్తకాల్లో ఉండేది నాలుగ్గోడల మధ్య చెప్పడం కాదు, సమాజం గురించి, జీవితం గురించి నేర్పాలి. ఉపాధ్యాయులు ఇలా చేయగలిగితే ప్రతి అమ్మాయి, అబ్బాయి ఆణిముత్యాల్లా తయారవుతారు.

ప్రత్యేక చట్టం కావాలి

దేశంలో సమసమాజం రావాలన్నా, కులర హిత సమాజం ఏర్పడాలన్నా, స్త్రీ-పురుషుల మధ్య అంతరాలు తొలగించాలన్నా కులాంతర వివాహాలు చేసుకునే వారికి కొన్ని అవకాశాలు కల్పించాలి. వీరికి రక్షణ కల్పించే ప్రత్యేక చట్టం కావాలి. ముందు ఆ జంటకు ఆర్థికంగా సహకరించాలి. ఒకరికి ఉద్యోగం ఇవ్వాలి. అమ్మాయిలకు ధైర్యం చెప్పాలి. వారి పిల్లలకు అన్నింట్లో 5 శాతం రిజర్వేషన్ కల్పించాలి. అలాగే భద్రత అనేది కీలకం. కాబట్టి వీరి వివాహాలను రికార్డ్ చేయాలి. అన్నింటి కంటే ముఖ్యంమైనది ఇలాంటి వివాహాల పట్ల సమాజానికి అవగాహన కల్పించాలి.

విధాన నిర్ణయాల్లో

భాగస్వామ్యం

విధాన నిర్ణయాల్లో మహిళలకు భాగస్వామ్యం లేదు. మహిళల సమస్యలంటే సంస్కరణ దృష్టితోనే చూస్తున్నారు. మహిళలకు విధాన నిర్ణయాల్లో ప్రాధాన్యం ఇవ్వకుండా స్త్రీ సమానత్వం సాధ్యం కాదు. మన రాష్ట్రంలో మంత్రి మండలిలో ఒక్క మహిళకు అవకాశం ఇవ్వలేదు. వీసీలుగా ఒక్క మహిళను తీసుకోలేదు. ఏండ్లు గడుస్తున్నా మహిళలను ద్వితీయ శ్రేణి పౌరులుగానే చూస్తున్నారు. సమాజంలో సగభాగమైన మనకు అధికారంలో కూడా మన వాటా మనకు రావాలి.

# లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు.

# గ్రామస్తుల ఫిర్యాదు పై విచారణ జరిగేనా ??

**- విచారణ చేయడానికి జిల్లా అధికారులు సైతం భయపడుతున్నట్లు ఆరోపణలు**

**- అధికారిపై విచారణ చేస్తారా అని అనుమానం వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు ?**

చివ్వెంల, మేజర్‌న్యూస్ : మండలంలోని గుంజలూరు గ్రామపంచాయతి కార్యదర్శి పై పలు ఆరోపణలు వస్తున్నాయి. ఉపాధిహామి పనిలో సైతం పనికి రానివారికి హాజరు వేసినట్లు సమాచారం. అదేవిదంగా గ్రామపంచాయతి నిధులను దుర్వినియోగం చేసాడని గ్రామస్తులు సైతం పలు మార్లు జిల్లాధికారులకు పిర్యాదుచేసిన పట్టించుకోవడం లేదని ఆరోపిస్తున్నారు.

***కాపాడుతున్నది ఎవరు ???***

పంచాయతీ కార్యదర్శి పై జిల్లా అధికారులతో పాటు, మండల అధికారులకి కూడా గ్రామస్తులు ఫిర్యాదులు చేసినప్పటికీ చర్యలు తీసుకోకుండా, ప్రభుత్వం నిబంధనల ప్రకారం విచారణ జరగకుండా నిలువరిస్తున్న వ్యక్తి ఎవరని గ్రామస్తులు గుసగుసలాడుతున్నారు.

***ఆ పంచాయతీ కార్యదర్శి పై విచారణ జరిగేనా ?***

గుంజలూరు పంచాయతీ కార్యదర్శి పై జిల్లా పంచాయతీరాజ్ అధికారికి గ్రామస్తులు ఫిర్యాదులు అందజేసినప్పటికీ ఆ అధికారి పై విచారణ చేయడానికి జిల్లా అధికారులు సైతం భయపడుతున్నట్లు ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. అదే విధంగా గ్రామంలో ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్ కావడంతో ఉపాధి హామీ పనిని పర్యవేక్షిస్తూ పనికిరాని వ్యక్తులకు హాజరు వేసినట్లు సమాచారం. అదేవిదంగా దిశలో వార్త రావడం జరిగింది. వీటి పైన స్పందించిన ఎంపీడీవో ఉపాధి హామీకి సంబంధించిన మస్టర్లను స్వాధీన పరచుకుని విచారణ చేసినట్లు సమాచారం. ఈ విచారణను సైతంజరగకుండా కొంతమంది రాజకీయ నాయకులతో పైరవీలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్నాయి. ఉపాధి హామీ పని పైన విచారణ చేపట్టిన అధికారులు పూర్తి వివరాలతో కూడిన నివేదికను జిల్లా స్థాయి అధికారులకు అందజేస్తారా లేక రాజకీయ నాయకుల మాటలను గౌరవించి ఆ అధికారిని కాపాడుతారో చూడాలి. గత నెల 30తారీఖున సూర్యాపేట జిల్లా పంచాయతీరాజ్ అధికారి కి గుంజలూరు గ్రామస్తులు పంచాయతీ కార్యదర్శి అవినీతి, అక్రమాలు, అహంకార పూరిత చర్యలు, గ్రామంలో చేస్తున్న రాజకీయంపై చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేయడం జరిగింది. ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఎవరైనా ప్రభుత్వఅధికారిపై గ్రామస్తులు ఫిర్యాదు చేస్తే ముందుగా ఫిర్యాదు చేసిన వ్యక్తులకు నోటీసు అందజేయ్యాలి. కానీ అధికారులు ఫిర్యాదు దారులకు నోటీసులు అందించలేదు. గత నెల 30వ తారీఖున ఇచ్చిన ఫిర్యాదు విచారణ సరిగా జరగలేదని పంచాయతీ కార్యదర్శికి అనుకూలంగా అధికారులు రిపోర్ట్ తయారు చేశారని ఫిర్యాదుదారులమైన తమకి ఎలాంటి సమాచారం ఇవ్వకుండా విచారణ చేయడం దుర్మార్గమని మళ్లీ గ్రామస్తులు ఈనెల రెండవ తారీఖున జిల్లా పంచాయతీరాజ్ అధికారి కార్యాలయంలో మళ్లీ పంచాయతీ కార్యదర్శి పై ఫిర్యాదు చేయడం జరిగింది. గత నెల 30వ తారీఖున ఫిర్యాదు చేసిన గంటలోపే గ్రామానికి చేరుకున్న అధికారులు ఫిర్యాదు చేసి27 రోజులు గడుస్తున్న గ్రామం వైపు అధికారులు కన్నెత్తి చూడక పోవడం విశేషం. పంచాయతీ కార్యదర్శి బ్లాక్ మెయిలింగ్‌కి తనపై అధికారికి షోకజ్ నోటీసులు జారీ చేసిన జిల్లా అధికారులు,



ఉపాధి హామీలో పనికి రాని వ్యక్తులకు హాజరు వేసిన పంచాయతీ కార్యదర్శికి ఎలాంటి షోకాజులు అందించకుండా మండలం మొత్తం ఉపాధి హామీ పనిని పర్యవేక్షించే ఏపిఓకు మెమో జారీ చేసినట్లు సమాచారం. పలు మార్లు పంచాయతీ కార్యదర్శి పై పిర్యాదులు వస్తున్న, జిల్లా అధికారులు కానీ మండల అధికారులు కానీ ఆ ఉద్యోగి పై ఎలాంటి నోటీస్ కూడా జారీ చేయకపోవడం విశేషం. ఓ ప్రైవేట్ వ్యక్తితో కలిసి జిల్లా అధికారులపై ఒత్తిడి తీసుకువస్తున్నట్లు, తోటి ఉద్యోగస్తులే ఆరోపిస్తున్నారు. అదేవిదంగా ఆ ఉద్యోగికి ఎలాంటి యిబ్బంది కల్గించవద్దని ఆ ఉద్యోగి పక్షాన బడా రాజకీయ నాయకులే జిల్లా అధికారులు పైరవి లు చేసి కాపాడుతున్నారని పలువురు గుసగుసలు ఆడుతున్నారు. యిప్పటికైనా జిల్లా అధికారులు ఆ ఉద్యోగిపై వస్తున్న ఆరోపణల పైన సమగ్ర విచారణ జరిపిస్తారా లేక ఆ ఉద్యోగికి అండగా నిలబడతారా వేచి చూడాలి.

# నిమ్మ వెంకులు, యాచారం కిష్టమ్మ మృతి బాధాకరం

**బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు**

**దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్**





చింతపల్లి, మేజర్‌న్యూస్ : వింజమూరు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నిమ్మ శంకరయ్య తండ్రి మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని పరామర్శించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు రమావత్ రవీంద్ర కుమార్ అదే గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు యాచారం సీతయ్య గౌడ్ సతీమణి యాచారం కిష్టమ్మ మరణించిన సందర్భంగా వారి కుటుంబాన్ని కూడా పరామర్శించిన దేవరకొండ మాజీ శాసనసభ్యులు బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు. రమావత్ రవీంద్ర కుమార్. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ చింతపల్లి మండల అధ్యక్షులు దొంతం. చంద్రశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ మండల నాయకులు ఉజ్జిని సాగర్ రావు, ఉడుత అక్రమ్ యాదవ్, వింజమూరి రవి, దండేటికార్ ప్రసాద్, ఆరెకంటి జంగయ్య, కానుగుల రాములు, నిమ్మ వీరయ్య, ఆరెకంటి రాధాకృష్ణ, రమావత్ బిచ్చ నాయక్, ఆరెకంటి కోటేష్, ఆరెకంటి విజయ్ కుమార్, పోలే చిన్న, ఆరెకంటి మురళి, కోట మరిబాబు, గార్లపాటి రవిచంద్ర, సీత జంగయ్య, నూనె యాదయ్య, పోలే వెంకటయ్య, మిడిదొడ్డి యాదయ్య, యాచారం వెంకటయ్య, యాచారం సత్యనారాయణ ,నిమ్మ శంకరయ్య, ప్రచారం మల్లయ్య, యాచారం బక్కయ్య, బిఆర్ఎస్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# రేషన్ డీలర్‌ను తొలగించాలని రేషన్ షాప్‌కు తాళం వేసిన గ్రామస్తులు

**పలుమార్లు తాళం వేసినా పట్టించుకోని అధికారులు**

**ఇబ్బందులు పడుతున్న రేషన్ వినియోగదారులు**

నూతనకల్, మేజర్‌న్యూస్ : లబ్ధిదారులతో అసభ్యకరంగా మాట్లాడుతున్న మండల పరిధిలోని యడవెల్లి గ్రామ రేషన్ డీలర్‌ను తొలగించాలని గ్రామస్తులు పలుమార్లు తాళం వేసినా అధికారులు పట్టించుకోవడంలేదని దానితో రేషన్ వినియోగదారులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, గ్రామ ప్రజలు శనివారం మరోసారి తాళం వేసినట్లు తెలిపారు. దీనికి కారణం రేషన్ డీలర్ వృద్ధుడు కావడంతో రేషన్ దుకాణానికి వచ్చిన వారితో అసభ్యకర పదజాలంతో ప్రవర్తిస్తున్నారని అతని తొలగించి వారి స్థానంలో కొత్తవారిని నియమించాలని రేషన్ వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని గ్రామ ప్రజలు రేషన్ వినియోగదారులు కోరుతున్నారు. ఇలా పరమార్లు జరిగినప్పటికీ ఏ అధికారి అతని పైన ఎలాంటి చర్యలు తీసుకోలేదని ఆరోపిస్తున్నారు. సందర్భంగా గ్రామస్తులు మాట్లాడుతూ రేషన్ బియ్యాన్ని సక్రమంగా పంపిణీ చేయడం లేదన్నారు. ఉండవలసిన స్టాక్ మించి అధికంగా ఉన్నందున అధికారులు ఆయనను గతంలో సస్పెండ్ చేసినా అతని తీరు మారడం లేదన్నారు. వయసు పైబడినందున ఆయ నను తొలగించి మరొకరికి అవకాశం ఇవ్వాలని, వినియోగదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చేయాలని అధికారులను గ్రామస్తులు కోరుతున్నారు.





# 4వ యోగసన జడ్జెస్ మీట్ కడారి మల్లేష్

నల్గొండ టౌన్, మేజర్‌న్యూస్ : 4వ రాష్ట్ర స్థాయి యోగాసనా జడ్జెస్ ట్రైనింగ్ హైదరాబాద్‌లోని దిండిగల్ విశాల్ ప్రకృతి రిసార్ట్స్‌లో ఈ నెల 28 నుండి 31 వరకు తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వయించారు,ఈ ట్రైనింగ్ లో తెలంగాణలోని 18 జిల్లాల నుండి 75 యోగాసనా ట్రైనీ జడ్జెస్ మరియు రిసోర్సెస్ పర్సన్స్ పాల్గొన్నారు. ఈ ట్రైనింగ్ ప్రోగ్రాంకి చీఫ్ గెస్ట్‌గా గవర్నమెంట్ కాలేజీ అఫ్ ఫిసికల్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ కుంభం రామి రెడ్డి గారు, తెలంగాణ యోగాసనా స్పోర్ట్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ జి.శ్రీధర్ రావు, జనరల్ సెక్రటరీ నందనం కృపాకర్, రామ్ రెడ్డి, తోట సతీష్, రాయనబోయిన శ్రీను పాల్గొన్నారు. నల్గొండ నుండి జడ్జెస్ ట్రైనింగ్ పొందారు వారిలో కడారి మల్లేష్, శ్రీనివాస్ రెడ్డి, వాని, జోజి, సైదులు వున్నారు.

